teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 100 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 4 ఆగస్టు 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## తాజాగా ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం




తెలంగాణ బ్యూరో, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పట్నుంచి చిన్నస్థాయి అధికారుల నుంచి ఉన్నతాధికారులు వరకూ భారీగా బదిలీలు జరిగిపోతున్నాయి. దీంతో పాటు ప్రమోషన్స్ కూడా గట్టిగానే ఉన్నాయి. ఇక ఐఏఎస్, ఐపీఎస్‌ల బదిలీలు కూడా ఉన్నాయి. తాజాగా ఎనిమిది మంది ఐఏఎస్

మిగతా 2 లో

# ఎక్సైజ్ శాఖను ఎండగట్టిన 'కాగ్'

### ఎక్సైజ్‌శాఖకు పన్ను చెల్లింపు విషయంలో రూ.77 కోట్ల అక్రమాలు

### అవకతవకలన్నీ 2017-22 మధ్య జరిగినట్లు తనిఖీల్లో గుర్తింపు



179 కేసులకు సంబంధించి

పన్నులు తక్కువ, ఆలస్యంగా చెల్లించిన వైనం

ఆరు ఎక్సైజ్ సూపరింటెంట్ కా ర్యాలయాల్లో

అపరాధ రుసుంలో అధికారులు నిర్లక్ష్యం

తాజాగా కాగ్ నివేదికలో స్పష్ట మైన అక్రమాలు వెల్లడి

తెలం గాణ ప్రభుత్వంలో గడిచిన నాలు గైదు ఏళ్లుగా జరిగిన అక్రమాలను కాగ్ ఎప్పటికప్పుడు ఎండగడుతూ వస్తుంది. తాజాగా తెలంగాణ ఎక్సై జ్‌శాఖకు పన్ను చెల్లింపు విషయం లో రూ.77 కోట్ల అక్రమాలు జరిగి నట్లు కాగ్ తన నివేదికలో స్పష్టంగా వెల్లడిం చింది. అవకతవకలు అన్నీ 2017-22మధ్య జరిగినట్లు తనిఖీ ల్లో గుర్తించామని తెలిపింది. ఈ సం దర్భంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ పని తీరుపై కాగ్ మండిపడింది.

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): దాదాపు 179కేసులకు సంబంధించి పన్నులు తక్కువ చెల్లించడం, ఆలస్యంగా చెల్లించినా అపరాధ రుసుం వసూలు చేయకపోవడం చేశారని వెల్లడించింది. అలాగే అసలు పన్నులే చెల్లించని వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొంది. దీనిపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చామని, ఇప్పటివరకూ ఎలాంటి స్పందన లేదని చెప్పింది. రాష్ట్రానికి నివేదిక ఇచ్చిన

మిగతా 2 లో



## ఆహార మిగులును సాధించిన దేశంగా భారత్

### ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ

ఆహార మిగులును సాధించిన దేశంగా భారత్ అవతరించిందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ఇప్పుడు ప్రపంచ ఆహార భద్రతకు సహకరించేందుకు భారత్ తనవంతు ప్రయత్నాలు చేస్తోందని ఆయన పేర్కొన్నారు. శనివారం ఢిల్లీలో 32వ వ్యవసాయ ఆర్థికవేత్తల అంతర్జాతీయ సదస్సు (ఐసీఏఈ) ను ప్రధాని మోడీ ప్రారంభించి ప్రసంగించారు.

న్యూ ఢిల్లీ, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): ఈ సదస్సు భారత్‌లో జరుగుతుండటం 65 ఏళ్ల తర్వాత మళ్లీ ఇదే తొలిసారి. ఇదే విషయాన్ని ప్రధాని గుర్తు చేస్తూ మా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ఈ సదస్సుకు ఆతిథ్యం ఇచ్చాం. అప్పట్లో మా దేశ వ్యవసాయ రంగం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. వాటన్నింటిని అధిగమించి ఆహార మిగులును సాధించే స్థితికి భారత్ ఎదిగింది" అని

మిగతా 2 లో



## వీధికుక్కల దాడులపై హైకోర్టు మరోసారి ఘాటు వ్యాఖ్యలు

### నియంత్రణ నిబంధనలకు జీహెచ్‌ఎంసీ, ప్రభుత్వానికి ఆదేశాలు

హైదరాబాద్, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): వీధికుక్కల దాడులపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేసింది. అమాయకులపై కుక్కల దాడులు, వాటి నియంత్రణ చర్యలు సమావేశాలు, సూచనలతో

మిగతా 2 లో



## పాఠశాలల్లో ప్రతిరోజూ గంటపాటు క్రీడల పీరియడ్

### ఈ మేరకు విద్యాశాఖకు ఆదేశాలు జారీ చేస్తాం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

.. వివరాలు 2లో



## అసెంబ్లీ చివరిరోజు ఒక్కసారిగా రాజేసుకున్న రాజకీయ వేడి

### కేటీఆర్ ట్విట్టర్ వేదికగా సెన్సేషనల్ ట్వీట్

.. వివరాలు 2లో



## పీజీ డెంటల్ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

### నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్న కన్వీనర్ కోటా

.. వివరాలు 2లో



## ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

### ఈ నెలాఖరులోపు మొదటి విడత మంజూరుకు సన్నాహాలు

### ప్రకటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మరో గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు ఇళ్ల నిర్మాణానికి సంబంధించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం కీలక ప్రకటన చేశారు. పథకంలో భాగంగా ఈ నెలాఖరులోపు మొదటి విడత కింద రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా

మిగతా 2 లో

## కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పు అమలుపై చర్చ

### అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అంశంపై హర్షం వ్యక్తం

హైదరాబాద్, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ చేయాలని మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎన్నో పోరాటాలు నిర్వహించారు. దీనికి సంబంధించిన విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణకు రాష్ట్రాలకు పవర్స్ ఇచ్చింది. దీంతో దేశవ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. సుప్రీం కోర్టు

మిగతా 2 లో



## బదిలీపై వెళ్తూ అక్రమాలకు తెరలేపిన సబ్ రిజిస్ట్రార్

### ఒకే రోజు ఏకంగా 300 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్

### ఏసీబీ అధికారులు దర్యాప్తులో బయటపడ్డ నిర్వాకం

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): సంగారెడ్డి జిల్లా నుంచి ఇటీవల బదిలీ అయిన ఓ సబ్ రిజిస్ట్రార్ వెళ్తూ వెళ్తూ పెద్ద ఎత్తున అక్రమాలకు తెరలేపాడు. ఒకే రోజు ఏకంగా 300 డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ చేశాడు. ఒకే రోజు అంత పెద్ద మొత్తంలో డాక్యుమెంట్ల





## కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్ఎస్ నేతల ధర్నాలు

### బీఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క

జయశంకర్ భూపాలపల్లి, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్ఎస్ నేతలు ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు మంత్రి సీతక్క. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుండే బీఆర్ఎస్ నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు. రుణ మాఫీ చేస్తుంటే కూడా జీర్ణించుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం బద్నాం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్

మిగతా 2 లో



## వరంగల్ ట్రై సిటీలో పెరుగుతున్న వాహనాల రద్దీ

### ట్రాఫిక్ సమస్యల నేపథ్యంలో పోలీసుల యాక్షన్ ప్లాన్

### ఏడు చోట్ల పార్కింగ్ ప్లేసులు.. కొత్తగా 10 సిగ్నలింగ్ వ్యవస్థ

వరంగల్, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): వరంగల్ ట్రై సిటీలో రోజురోజుకు వాహనాల రద్దీ పెరిగిపోతోంది. పండుగల టైంలో ట్రాఫిక్ మరీ ఎక్కువవుతోంది. కానీ సిటీలో రద్దీకి అనుగుణంగా పార్కింగ్ ప్లేసులు, రష్ ఎక్కువగా ఉండే జంక్షన్లలో సిగ్నలింగ్ వ్యవస్థ లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ ట్రాఫిక్ కష్టాలకు ఫుల్ స్టాప్

మిగతా 2 లో



## సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తితో మంద కృష్ణ మాదిగ భేటీ

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణతో ఎమ్ఆర్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ భేటీ అయ్యారు. ఎస్సీ

మిగతా 2 లో

# ఎక్సైజ్ శాఖను ఎండగట్టిన 'కాగ్'

**మొదటి పేజీ తరువాయి**

అనం తరం ఎక్సైజ్ శాఖ 11కేసుల్లో రూ. 11లక్షలు వసూలు చేసినట్లు కాగ్ తెలిపింది. 2018 డిసెంబరు నుంచి 2022 మార్చి మధ్య 6 ఎక్సైజ్ సూ పరింటెండెంట్ కార్యాలయాల పరి ధిలో అపరాధ రుసుం చెల్లింపులో అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు కాగ్ తెలిపింది. 46 బార్ అండ్ రెస్టా రెంట్లు తమ లైసెన్సుల పునరు ద్ధర ణ రుసుం, వార్షిక బార్ ఎక్సైజ్ పన్ను చెల్లింపుల విషయంలో ఆల స్యం చేసినట్లు తెలిపింది. అయితే వారికి రూ.71లక్షల అపరాధ రు సుం విధించకుండా అధికారులు వదిలేసినట్లు నిగ్గు తేల్చింది. ఈ అంశాన్ని గత బీఆర్ఎస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పందని లేదని చెప్పింది.సికింద్రాబాద్ డీపీఈవో కార్యాలయ రికార్డులను 2022 ఫిబ్రవరిలో ఆడిట్ చేస్తున్న సమ యంలో రెండు బార్లు రూ.24లక్షలు చెల్లించని విషయం తమ దృష్టికి వచ్చినట్లు కాగ్ వెల్లడించింది. 20 20-21కి సంబంధించి రెండు బార్లు వార్షిక ఎక్సైజ్ పన్ను చెల్లించలేదని, వసూలు చేసేందుకు చర్యలు తీసు కుంటామని డీపీఈవో చెప్పారని తెలిపింది. దీనిపై 2022నవంబర్‌లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా స్పం దించలేదని చెప్పింది. 2017-18, 2018-19 సంవత్సరాలకు సంబం ధించి మేడ్చల్ ఆర్కే డిస్టిలరీస్ ఎక్సైజ్ పన్ను చెల్లింపులో ఆలస్యం చేసినా అధికారులు సరైన చర్యలు తీసుకోలేదని వెల్లడించింది. ఆల స్యం చేసినందుకు విధించాల్సిన రూ.86.99 లక్షల అపరాధ రుసుం ను సైతం ఎక్సైజ్‌శాఖ విధించలేదని తెలిపింది. ఈ విషయం 2022జన వరిలో రికార్డులు పరిశీలించిన సమ యంలో గుర్తించినట్లు కాగ్ పేర్కొం ది.శంషాబాద్ డీపీఈవో పరిధిలో 12మంది బార్ లైసెన్సుదారులపైనా అధికారులు సరైన చర్యలు తీసుకో లేదని కాగ్ తన నివేదికలో తెలిపిం ది. 2019 జనవరి నుంచి 2020 నవంబర్ వరకూ పన్ను చెల్లింపు విషయంలో వారు ఆలస్యం చేసినా విధించాల్సిన రూ.10.44 లక్షల అపరాధ రుసుం విధించలేదని వెల్లడించింది. 2022మార్చిలో ఖమ్మం, మహబూబాబాద్ డీపీ ఈవోల పరిధిలో ఎలైట్ బార్లకు సంబంధించి ఆడిట్ చేశామని, అయితే మూడు బార్లు రూ.12ల క్షల ఎక్సైజ్ ట్యాక్స్, అదనపు ఎక్సైజ్ ట్యాక్స్ తక్కువగా చెల్లిం చినట్లు గుర్తించామని కాగ్ తన నివేదికలో స్పష్టంగా వెల్లడించింది.

## వీధికుక్కల దాడులపై హైకోర్టు మరోసారి ఘాటు వ్యాఖ్యలు

**మొదటి పేజీ తరువాయి**

సరిపెట్టకుండా సమగ్ర కార్యాచరణ అవసరమని తేల్చిచెప్పింది. జంతు పునరుత్పత్తి నియంత్రణ నిబంధనలను అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీని, ప్రభుత్వాన్ని ఆదేశించింది. వీటితో పాటు గ్రేటర్ హైదరాబాద్ వెలుపల జంతు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని జీహెచ్ఎంసీని ఆదేశించింది. కుక్కకాటు, వీధికుక్కలపై ప్రజలు సంప్రదించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని, ఫిర్యాదులు అందిన వెంటనే కుక్కలను పట్టుకునేందుకు వాహనాలు 24 గంటలూ అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించింది. వీటన్నింటిపై యాక్షన్ నివేదిక సమర్పించాలని ఆదేశిస్తూ విచారణను సెప్టెంబర్ 2వ తేదీకి వాయిదా వేసింది. కాగా హైదరాబాద్‌లోని వనస్థలిపురానికి చెందిన ఎంఈ విక్రమాదిత్య వీధికుక్కలను నియంత్రించాలంటూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 19న బాగంబేర్‌పేటలో కుక్కల దాడితో పాఠశాల విద్యార్థి మృతి చెందడంపై పత్రికల్లో వచ్చిన ఘటనను హైకోర్టు ప్రజా ప్రయోజన వ్యాజ్యంగా పరిగణించింది. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావుతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది.

**చేయాల్సిన పనులు ఇవే**

- ఆపరేషన్ తర్వాత జంతువులను ఉంచేందుకు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది.
- స్థానిక సంస్థలు తమ సిబ్బందితో జంతు పునరుత్పత్తి నియంత్రణ కార్యక్రమాలను చేపట్టాలి.
- స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేసి ప్రాజెక్ట్ ఇన్ చార్జిని నియమించాలి.
- ఏబీసీ నిబంధనలలోని 11 ప్రకారం కుక్కలను పట్టుకుని స్టెరిలైజ్ చేసి వ్యాక్సిన్ వేయించి వదిలేయాలని, ఫిర్యాదుల ఆధారంగా వీధికుక్కలను పట్టుకోవాలని సూచించారు.
- స్టెరిలైజేషన్, వ్యాక్సినేషన్ల కోసం పట్టుబడితే వాటిని పూర్తి చేసిన తర్వాత అక్కడే వదిలేయాలి, అయితే పునరావాసం కోసం పట్టుబడితే వదిలిపెట్టాల్సిన పనిలేదు.

## పాఠశాలల్లో ప్రతిరోజూ గంటపాటు క్రీడల పీరియడ్

హైదరాబాద్, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలల్లో ప్రతిరోజూ గంటపాటు క్రీడల పీరియడ్ ఉండేలా విద్యాశాఖకు ఆదేశాలిస్తామని శాసనమండలిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గ్రామాల్లోని క్రీడాప్రాంగణాలను వినియోగంలోకి తెచ్చి, ఆగస్ట్ 15, జనవరి 26న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆటలపోటీలు నిర్వహిస్తామని ఆయన వెల్లడించారు. క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని, నిత్యం గంట స్పోర్ట్స్ పీరియడ్ పెట్టాలని ఎమ్మెల్సీలు ఆయన దృష్టికి తేవడంతో ఈ ప్రకటన చేశారు.

## అసెంబ్లీ చివరి రోజు ఒక్కసారిగా రాజేసుకున్న రాజకీయ వేడి

హైదరాబాద్, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ చివరి రోజు ఒక్క సారిగా రాజకీయ వేడి రాజుకుంది. దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో వివాదం ముదురుతోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా సెన్సేషనల్ ట్వీట్ చేశారు. పోరాటం తమకు కొత్త కాదన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు అని నమ్మించి రాహుల్ గాంధీ తెలంగాణ యువతను మోసం చేస్తున్న విధానం మీద అవసరమైతే ఢిల్లీకి వెళ్లి ఎండగడతామన్నారు. వదిలిపెట్టేది లేదని మీరు బూతులు తిట్టినా, అవమానించినా ప్రశ్నిస్తూనే ఉంటామని, నిలదీస్తూనే ఉంటామని తెలిపారు.

## పీజీ డెంటల్ సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని పీజీ డెంటల్ సీట్ల భర్తీకి కాళోజీ నారాయణరావు ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. నీట్ ఎండీఎస్-2024లో అర్హత సాధించిన వారు దరఖాస్తుకు అర్హులని పేర్కొంది. ఎండీఎస్ కోర్సులో కన్వీనర్ కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో ఈ నెల 4న ఉదయం 8 గంటల నుంచి 8న సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొంది. పూర్తి సమాచారం కోసం యూనివర్సిటీ వెబ్‌సైట్ http://www.knruhs.telangana.gov.in సంప్రదించాలని కోరింది.

## ఆహార మిగులును సాధించిన దేశంగా భారత్

**మొదటి పేజీ తరువాయి**



వ్యాఖ్యానించారు. ఒకప్పుడు భారత్‌లో ఆహారభద్రత గురించి యావత్ ప్రపంచం ఆందోళన చెందేది. ఇప్పుడు ప్రపంచ ఆహార అవసరాలను తీర్చే స్థాయికి భారత్ పురోగమించింది అని మోడీ తెలిపారు. ప్రస్తుతం పాలు, పప్పుదినుసులు, సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే మొదటి స్థానంలో భారత్ ఉందన్నారు. ఆహారధాన్యాలు, పండ్లు, కూరగాయలు, పత్తి, చక్కెర, తేయాకు పంటల్లో రెండో అతిపెద్ద ఉత్పత్తిదారుగా అవతరించిందని పేర్కొన్నారు.

సుస్థిర వ్యవసాయానికి ప్రాధాన్యం.

ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే 1,900 కొత్త వంగడాలను గత పదేళ్లలో భారత వ్యవసాయ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారని ప్రధాని తెలిపారు. రసాయన రహిత సహజ వ్యవసాయాన్ని భారత్ ప్రోత్సహిస్తోందన్నారు. ఇటీవల భారత్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ సుస్థిర వ్యవసాయానికి పెద్దపీట వేసిన విషయాన్ని మోడీ గుర్తుచేశారు. భారత్ ఆర్థిక విధానాలకు వ్యవసాయ రంగమే కేంద్ర బిందువు అని చెప్పారు. ఈనెల 7 వరకు ఢిల్లీలో జరగనున్న ఐసీఏఈ సదస్సులో 70 దేశాలకు చెందిన దాదాపు వెయ్యి మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. "సుస్థిర వ్యవసాయ - ఆహార వ్యవస్థల దిశగా పరిణామం" అనే థీమ్‌తో ఈ ఏడాది సదస్సును నిర్వహిస్తున్నారు.

## కాంగ్రెస్ పాలనను చూడలేకే బీఆర్ఎస్ నేతల ధర్నాలు

**మొదటి పేజీ తరువాయి**

నేతలు 7 లక్షల కోట్లు అప్పులు చేసి బయటపడ్డారని తెలిపారు సీతక్క. 10 ఏళ్లలో ఉద్యోగాలు ఇవ్వనీ బీఆర్ఎస్ ఇప్పుడు కొలువు కోసం కొట్లాడం సిగ్గుచేటన్నారు. ఉద్యోగాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టిన నాయకులే ఇప్పుడు ధర్నాలు చేయడం విడ్డూరమన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తే తట్టుకోలేక విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. ధరణి వల్ల సామాన్యులు, పేద రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణిని భూమాతగా మారుస్తామంటే అడ్డుతగులుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘనపురం మండలం గాంధీ నగర్ దగ్గర 60 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు భూపాలపల్లి జిల్లా ప్రజలకు శనివారం చాలా శుభపరిణామం అని అన్నారు. వర్షాలతో దెబ్బతిన్న రహదారుల నిర్మాణానికి 97 కోట్లు మంజూరు చేశామన్నారు. త్వరలోనే ములుగులో స్థల సేకరణ చేసి ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగాలు కూడా పల్లెలలో ఎలా క్రియేట్ చెయ్యగలమో మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలో చేస్తామన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

**మొదటి పేజీ తరువాయి**

ఉందని వెల్లడించారు. అర్హులైన వారందరికీ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క పర్యటించారు. గాంధీనగర్ క్రాస్ మైలారం గుట్టపై ఇండస్ట్రియల్ పార్కుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పొంగులేటి మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో సీఎం కేసీఆర్ ఏ వేదికపైకి ఎక్కినా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల గురించి మాయమాటలు చెప్పారని, తన సొంత నియోజకవర్గంలో నిర్మించిన ఇళ్లను పేపర్లలో ఫోటోలు వేయించుకుని ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో ఓట్లు అడిగారని మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం 1.50 లక్షల ఇళ్లు మాత్రమే నిర్మిస్తే నేడు ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలోనే 4.50 లక్షల ఇళ్లు నిర్మించబోతున్నట్లు చెప్పారు.

**సాగు భూములకు పట్టాలు**

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమమే జోడెద్దుల్లా పేదల కోసం కృషి చేస్తుందని మంత్రి పొంగులేటి అన్నారు. భూములు సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిదని వెల్లడించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్థికంగా భారమైనా రైతు రుణమాఫీ చేస్తున్నామని చెప్పారు. 'గత ప్రభుత్వం రూ.7.20 లక్షల కోట్లు అప్పులు చేసింది. రాష్ట్రంలో ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఇచ్చిన మాట నెరవేర్చాలని సీఎం పట్టుబట్టి రుణమాఫీ చేస్తున్నారు. ఇప్పటికే రెండు విడతల్లో రూ.లక్షన్నర వరకు ఉన్న రుణాలు మాఫీ చేశాం. ఈ నెలాఖరు వరకు రూ.2 లక్షల వరకు ఉన్న రుణాలు మాఫీ చేస్తాం. రైతులకు అవసరమైన పనిముట్లలో ఇవ్వాల్సిన రాయితీలను బీఆర్ఎస్ ప్రభుత్వం మర్చిపోతే కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజుగా చేసేందుకు రైతు రుణమాఫీతో పాటు రైతు భరోసా, వ్యవసాయ పనిముట్లపై రాయితీ, పంట ఇన్సురెన్సు, విత్తనాలపై రాయితీలు ఇస్తున్నాం. అని మంత్రి పేర్కొన్నారు.

# నాగార్జున సాగర్ జలాశయానికి భారీ వరద



**ప్రస్తుతం అవుట్ ఫ్లో 27,238 క్యూసెక్కులు**

**నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం నిండిన 563.60 అడుగులు**

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 03 (తీన్మార్ న్యూస్): నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం డ్యామ్‌కు ఇన్‌ఫ్లో 4.94 లక్షల క్యూసెక్కులుగా ఉన్నది. ప్రస్తుతం అవుట్ ఫ్లో 27,238 క్యూసెక్కులుగా ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 563.60 అడుగులు ఉన్నది. డ్యామ్ నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం నీటి నిల్వ 240.83 టీఎంసీలుగా ఉన్నది. సాగర్ కుడి కాలువకు 6,324 క్యూసెక్కులు ఎడమ కాలువకు 1418, ఎల్ఎల్‌బీసీ (ఏఆర్ఎంపీ)కి మరో 1800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మరో వైపు జూరాల ప్రియ దర్శిణి డ్యామ్‌కు సైతం వరద ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయానికి 2.90లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. ప్రస్తుతం జలాశయం నుంచి 2,66,192 వరదను దిగువకు వదులుతున్నారు. స్పిల్‌వే నుంచి 2,45,750 క్యూసెక్కులు, పవర్‌హౌస్ నుంచి 17,782 క్యూసెక్కులు విడుదలవుతున్నది. జలాశయం నీటిమట్టం 7.991 టీఎంసీలకు గాను ప్రస్తుతం 4.284 టీఎంసీల నిల్వ ఉన్నది.

# వరంగల్ ట్రై సిటీలో పెరుగుతున్న వాహనాల రద్దీ

**మొదటి పేజీ తరువాయి**



పెట్టేందుకు పోలీసులు రెడీ అవుతున్నారు. జంక్షన్లలో సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు పార్కింగ్ ప్లేసులు అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తున్నారు.

సెల్లార్లు, ఫుట్ పాత్ ఆక్రమణలపై నజర్

వరంగల్ నగర రోడ్లపై నిత్యం లక్షకు పైగా వాహనాలు రాకపోకలున్నట్టు అధికారుల అంచనా వేస్తున్నారు. వివిధ అవసరాల కోసం లక్షలాది మంది నగరానికి వస్తుండగా సిటీలో బండ్లు పార్క్ చేసేందుకు అనువైన ప్రదేశాలు మాత్రం లేవు. ఓ వైపు పార్కింగ్ ప్లేసులు లేక, మరోవైపు కమర్షియల్ కాంప్లెక్స్‌లలో సెల్లార్లను వినియోగించుకోలేని పరిస్థితి ఉండటంతో వరంగల్, హనుమకొండలోని బిజినెస్ అడ్డాలు, ఆసుపత్రుల వద్ద బండ్లన్నీ రోడ్లపైనే ఉంటున్నాయి. వరంగల్ ట్రై సిటీలో వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండే ఏడు ప్రాంతాల్లో పార్కింగ్ ప్లేసులు వినియోగంలోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు.

**సిటీలో ఫుట్‌పాత్ ఆక్రమణలు**

సిటీలో ఫుట్ పాత్‌లు దాదాపు 90 శాతం ఆక్రమణల చెరలోనే ఉండగా, రోడ్ల వెంట హోటల్స్, ఆసుపత్రులు, షాపింగ్ మాల్స్, వివిధ కాంప్లెక్సుల నిర్వాహకులు ఫుట్ పాత్ లను కూడా వాడుతున్నారు. దీంతో పాదచారులు కూడా వాటిని వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. ఫలితంగా జనాలు కూడా మెయిన్ రోడ్లపైనే నడుస్తుండటంతో ట్రాఫిక్ చిక్కులు కూడా ఎదురవుతున్నాయి. ఈ ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగించేందుకు పోలీసులు కసరత్తు చేస్తున్నారు. అలాగే సెల్లార్లను పార్కింగ్ కోసం కాకుండా ఇతర అవసరాలకు వినియోగించేవారిపై దృష్టి పెడుతున్నారు.

**కొత్త జంక్షన్లలో సిగ్నల్స్**

గ్రేటర్ సిటీలో వెహికిల్స్ ను కంట్రోల్ చేయడానికి జంక్షన్‌ల అభివృద్ధి, సిగ్నలింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ఆఫీసర్లు ప్రపోజల్స్ సిద్ధం చేశారు. పది జంక్షన్లలో పని చేయని పాత సిగ్నల్స్ మార్చడంతో పాటు రద్దీ ఎక్కువగా ఉంటున్న మరో 10 జంక్షన్లలో కొత్తగా సిగ్నల్స్ ఏర్పాటు చేయనున్నారు. రెండు రోజుల కిందట రోడ్డు సేఫ్టీ మీటింగ్ నిర్వహించిన వరంగల్ సీపీ అంబర్ కిశోర్ ఝా, గ్రేటర్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే, హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్య, ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ నగరంలో పార్కింగ్ ప్లేసులు, కొత్తగా సిగ్నల్స్ ఏర్పాటు చేయనున్న ప్రాంతాలను విజిట్ చేశారు.

పార్కింగ్ ప్లేసులు ఏర్పాటు చేయబోయే ప్రాంతాలు

వరంగల్ రైల్వే స్టేషన్, వరంగల్ హెడ్ పోస్టాఫీస్, వరంగల్ చౌరస్తా, హనుమకొండ చౌరస్తా, అశోక జంక్షన్అదాలత్ జంక్షన్, కాజీపేట చౌరస్తా

కొత్తగా సిగ్నల్స్ వ్యవస్థ ఏర్పాటు చేయనున్న జంక్షన్లు

మడికొండ, వడ్డేపల్లి చర్చి, పెగడపల్లి డబ్బాలు, పెద్దమ్మగడ్డ జంక్షన్ , న్యూ శాయంపేట, తెలంగాణ జంక్షన్, వరంగల్ ఆర్టీఏ ఆఫీస్, మర్కజీ స్కూల్ జంక్షన్, కేఎల్ఎన్ రెడ్డి కాలనీ జంక్షన్, కిట్స్ కాలేజీ క్రాస్ రోడ్డు.

## బదిలీపై వెళ్తూ అక్రమాలకు తెరలేపిన సబ్ రిజిస్ట్రార్

**మొదటి పేజీ తరువాయి**

రిజిస్ట్రేషన్లు కావడంతో అనుమానం వచ్చిన ఏసీబీ అధికారులు దర్యాప్తు చేయడంతో ఆ సబ్ రిజిస్ట్రార్ నిర్వాకం బయటపడింది. సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో ఒకే రోజు పెద్ద మొత్తంలో డాక్యుమెంట్లు రిజిస్ట్రేషన్ కావడంతో ఏసీబీ అధికారులు తాజాగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ జరిగిన డాక్యుమెంట్లు, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీలు చేస్తున్న క్రమంలో కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఓ అధికారి కిటికీలో నుంచి రూ.96వేల నగదును బయటకు విసిరివేయడం కలకలం సృష్టించింది. సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అలాగే అనుమానాస్పదంగా ఉన్న 64 డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు హైదరాబాద్‌కు తరలించినట్లు తెలుస్తోంది. అయితే జిల్లాలోని ఏసీబీ అధికారులకు తెలియకుండా హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన ఏసీబీ అధికారుల బృందం ఈ తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం.

## తాజాగా ఎనిమిది మంది ఐఏఎస్ అధికారుల బదిలీలు

**మొదటి పేజీ తరువాయి**

అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

**బదిలీ అయినా అధికారులు**

- రవాణా, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్‌రాజ్.
- ఎస్సీ అభివృద్ధి శాఖ కమిషనర్‌గా టి.కె.శ్రీదేవి.
- కమర్షియల్ టాక్స్ కమిషనర్‌గా రిజ్వీ కి అదనపు బాధ్యతలు.
- రెవెన్యూ జాయింట్ సెక్రటరీగా హరీష్.
- మార్కెటింగ్ శాఖ డైరెక్టర్‌గా ఉదయ్‌కుమార్‌కు అదనపు బాధ్యతలు.
- పురపాలకశాఖ ఉపకార్యదర్శిగా ప్రియాంక.
- హెచ్ఏసీఏ ఎండీగా చంద్రశేఖర్‌రెడ్డి.
- మార్కెట్ ఫెడ్ ఎండీగా శ్రీనివాస్‌రెడ్డి బదిలీ అయ్యారు.

కాగా.. ఇటీవలే పలు జిల్లాల్లో కలెక్టర్ల బదిలీలు జరిగిన విషయం తెలిసిందే. 20 మంది ఐఏఎస్ లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఖమ్మం, కరీంనగర్, నారాయణపేట, సూర్యాపేట జిల్లాలతో సహా 20 జిల్లాల్లో కలెక్టర్లు బదిలీ అయ్యారు. ఆ తరువాత, లోక్ సభ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో బదిలీలు నిలిచిపోయాయి. అయితే ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పాలనాపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్దఎత్తున ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది.

## సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తితో మంద కృష్ణ మాదిగ భేటీ

**మొదటి పేజీ తరువాయి**

ఉపకులాల వర్గీకరణకు సుప్రీం కోర్టులో తీర్పు వెలువడిన సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాజీ చీఫ్ జస్టిస్ ను సత్కరించారు. ఎన్వీ రమణ సీజేఐగా ఉన్న సమయంలోనే సుప్రీం కోర్టులో ఎస్సీ వర్గీకరణ అంశానికి సంబందించిన కేసు విచారణకు వచ్చిందని, పంజాబ్ ప్రభుత్వం దాఖలు చేసిన కేసును విచారణకు అనుమతించి, సీజేఐగా 5 గురు సభ్యుల ధర్మాసనానికి పంపారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కేసును సుప్రీంకోర్టు లో అనుమతించినందుకు ఎన్వీ రమణకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమించినందుకు మంద కృష్ణ మాదిగ బృందాన్ని మాజీ సీజేఐ ఎన్వీ రమణ అభినందించారు. కాగా ఎస్సీ ఉపకులాల వర్గీకరణకు ఆమోదం తెలుపుతూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరించుకునే అధికారం రాష్ట్రాలకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేశింది.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు తీర్పు అమలుపై చర్చ

**మొదటి పేజీ తరువాయి**

తీర్పును దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు స్వాగతించాయి. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లోనే కోర్టు నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో మొదట ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు శనివారం హైదరాబాద్ లో సమావేశం అయ్యారు. ఈ సమావేశానికి మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షత వహిస్తుండగా సుప్రీంకోర్టు తీర్పు అమలు పై చర్చిస్తున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ మాదిగ ఎమ్మెల్యేలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు, ఉద్యమ నాయకులు అందరూ హాజరైనట్లు తెలుస్తుంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# వర్గీకరణ తీర్పు... నెక్స్ట్ ఏంటీ

ఎస్సీ, ఎస్టీలను వర్గీకరించే అదికారం రాష్ట్రాలకు ఉందా అనే అంశంపై దేశ సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు చెప్పింది. దీనిపై 23 పిటిషన్లు దాఖలు కాగా, ఈ ఏడాది ఫిబ్రవరిలో సీజేఐ నేతృత్వంలో రాజ్యాంగ ధర్మాసనం మూడు రోజులు సుదీర్ఘ వాదనలు విన్నది. విచారణ పూర్తి చేసింది ఎట్టకేలకు తీర్పు వెలువరించింది. వర్గీకరణ అంశం చాలా ఏళ్లుగా డిమాండ్ ఉంది.. న్యాయస్థానంలోనూ పెండింగ్‌లో ఉంది. తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం సుధీర్ఘ పోరాటమే జరుగుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణలో ఏర్పాటు చేసిన సభలో ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఈమేరకు సుప్రీకోర్టుకు కేంద్రం తరఫున విన్నవిస్తామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణను న్యాయమైన డిమాండ్‌గా పేర్కొన్నారు. దీంతో ఎన్నికల్లో మాదిగ సామాజికవర్గం మద్దతు బీజేపీకే ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ పిలుపునిచ్చారు. అసెంబ్లీతోపాటు, లోక్‌సభ ఎన్నికల్లోనూ మాదిగలు బీజేపీకి అనుకూలంగా ఓటువేశారు. హైదరాబాద్ సభలో చెప్పినట్లుగానే మోదీ వర్గీకరణపై నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తాజాగా సుప్రీం కోర్టు కూడా వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడం గమనార్హం. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తరగతుల్లో (ఎస్టీ) వర్గీకరణ అంశంపై ఏడుగురు సభ్యుల సుప్రీం కోర్టు ధర్మాసనం సుదీర్ఘ విచారణ తర్వాత సంచలనమైన తీర్పు వెల్లడించింది. 6?1 తేడాతో వర్గీకరణను సమర్థించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో వాదనలు పూర్తి చేసిన ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. తాజాగా గురువారం తీర్పు వెల్లడించింది. వర్గీకరణ సమంజసమేనని స్పష్టం చేసింది. అయితే, ధర్మాసనంలోని జస్టిస్ బేలా త్రివేది మాత్రం వర్గీకరణకు వ్యతిరేకంగా తీర్పు రాశారు. ఉప?వర్గీకరణ సాధ్యం కాదని అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉంటే.. ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకే ఉందని సీజేఐ జస్టిస్ డీవై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. స్టేట్ ఆఫ్ పంజాబ్ వర్సెస్ దవిందర్ సింగ్ కేసులో తొలుత ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ చేపట్టింది. 2020లో దీనిని విస్తృత ధర్మాసనానికి నివేదించింది. వర్గీకరణ అనుమతించదగినది కాదని ఈవీ చిన్నయ్య వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో కో?ఆర్డినేట్ ధర్మాసనం ఇచ్చిన తీర్పును పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫిబ్రవరిలో మూడు రోజులు వరుసగా విచారణ పూర్తిచేసి.. తీర్పు వాయిదా వేసింది. ఇక తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమిస్తోంది. రెండు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలు ఉన్నాయి. వీటిలో మాల, మాదిగ ప్రధానమైనవి. ఎస్సీల్లో మాల సామాజికవర్గానికి చెందినవాళ్లు సామాజికంగా, విద్యాపరంగా ముందజంలో ఉన్నారు. వారి జనాభా మాదిగలతో పోలిస్తే, చాలా తక్కువ. అయినా ఎస్సీ రిజర్వేషన్లన్నీ వారే అనుభవిస్తున్నారంటూ మాదిగ, దాని ఉప కులాలు ఆరోపిస్తున్నాయి. ఎస్సీ రిజర్వేషన్లపై అధ్యయనం కోసం 1965లో లాల్ బహదూర్ శాస్త్రి ప్రభుత్వం లోకూర్ కమిషన్‌ను నియమించింది. కమిషన్ నివేదిక మాదిగలు అన్యాయానికి గురవుతున్నట్టు తెలిపింది. 1996 సంవత్సంలో ఎస్సీ వర్గీకరణ కోసం మందకష్ణ మాదిగ నేతృత్వంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఉద్యమాలు ప్రారంభించింది. దీంతో నాటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ వేసింది. ఈ కమిషన్ నివేదిక ప్రకారం.. 2002లో నాటి ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించింది. మొత్తం 15 శాతంలో మాదిగ దాని ఉప కులాలకు 7 శాతం, మాల, దాని ఉప కులాలకు 6 శాతం, ఇతర కులాలకు 2 శాతం వర్గీకరించి అమలు చేసింది. అయితే ఎస్సీ వర్గీకరణ అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో ఆ రిజర్వేషన్లు కాస్తా రద్దయ్యాయి. 2008 లో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వర్గీకరణపై అధ్యయనం చేయడానికి ఉషా మెహ్రా కమిషన్ వేసింది. ఆ కమిషన్ నివేదిక ప్రకారం కూడా ఎస్సీల్లో మాదిగలు వెనుకబడి ఉన్నారని తేల్చింది. . విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని పేర్కొన్న చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన కులాలకు లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడింది. కాగా.. సుప్రీంకోర్టు తీర్పుతో మంద కృష్ణమాదిగ భావోద్వేగానికి గురయ్యారు.. మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్న మంద కృష్ణ.. తమ 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందంటూ పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతానికి ప్రధాని మోదీ చొరవ తీసుకున్నారని మందకృష్ణ పేర్కొన్నారు. అమిత్‌షా, వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ చేసేలా చూసిన చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలంటూ పేర్కొన్నారు. ఈ విజయాన్ని అమరులకు అంకితం ఇస్తున్నామని.. రిజర్వేషన్ల సిస్టమ్ ఇప్పుడు రెండో అడుగు వేయబోతుందని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ అనివార్యమని పేర్కొన్న మందకృష్ణ.. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమడ్ చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని.. రీనోటిఫికేషన్లు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ కోరారు.. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహిస్తామని.. తమకు సహకరించినవారి కోసం అభినందన సభ ఏర్పాటు చేస్తామంటూ మందకృష్ణ కోరారు. అన్ని వర్గాలకు సమన్యాయం చేయడానికి వర్గీకరణ ఒక్కటే మార్గమని సూచించింది. దీనికి పార్లమెంట్‌లో చట్టం తేవడం ఒక్కటే మార్గం అని సూచించింది. ఎట్టకేలకు సుప్రీ కోర్టే ఎస్సీ, ఎస్టీల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువరించింది.

# బొత్తలపాలెం గ్రామంలో తల్లిపాల వారోత్సవ ర్యాలీ

## అంగన్వాడీ 1.2 ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమం




పాలకవీడు, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): పాలకవీడు మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం అన్నప్రాసన ధూపాటి భార్గవి కూతురు శరణ్యకు అన్నప్రాసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు ఎస్ ప్రేమలత జానకమ్మలు మాట్లాడుతూ తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని అమృతం లాంటివని వారు తెలియజేశారు బిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని వారు తెలియజేశారు గ్రామంలోని ప్రతి ఒక్కరూ 5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకి పంపించాలని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా బిడ్డల ఆరోగ్యం




కోసం అనేక రకాలైన పౌష్టికాహారం అందిస్తున్నదని వారు తెలిపారు అంగన్వాడి కేంద్రాల్లో పాలు గుడ్లు బాలామృతం గర్భిణీలకు బాలింతలకు సంపూర్ణ పౌష్టికాహారం అందజేస్తున్నదని వాటిని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని వారు కోరారు అంతే కాకుండా పేద కుటుంబాలు సైతం మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లల్ని ప్రైవేట్ స్కూల్లో పంపిస్తున్నారని అది శ్రేయస్కరం కాదని ఆర్థిక భారం కుటుంబంపై పడుతుందని ప్రభుత్వం అందిస్తున్న అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని ఉపయోగించుకుని ఐదు సంవత్సరాలు పిల్లల్ని అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉప్పెల్లి బాబు కందగట్ల అనంత ప్రకాష్ ఆశా వర్కర్లు పిన్నెల్లి జ్యోతి ఊటుకూరు నాగ సుకన్య వివోఏలు తిపిరిశెట్టి శైలజ సుందరి నాగమణి సంఘ బంధం కోశాధికారి కందగట్ల భానుమతి ఆయా ఎల్లమ్మ మరియు రామినేని పద్మ షేక్ మైబు కోన సంధ్య లక్ష్మి తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# బచ్చలకూరి మోజస్ మృతి బాధాకరం

## సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్

## మాజీ జెడ్పిటిసి మిషన్ నరసింహ తిరువూరు

పాలకవీడు, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): శనివారం పాలకవీడు మండలం మహంకాళి గూడెం గ్రామంలో దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ విశ్రాంత కార్మికుడు బచ్చలకూరి మోజస్ అనారోగ్యంతో గత రెండు రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. శనివారం సిఐటియు జిల్లా నాయకులు కందగట్ల అనంత ప్రకాష్ మాజీ జెడ్పిటిసి మిషన్ నరసింహ తిరువూరు మహంకాళి గూడెంలోని వారి స్వగృహంలో పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణ దశ నుండి అందులో కార్మికులుగా పనిచేస్తూ సిఐటి నాయకునిగా 1982 నుండి 1995 వరకు ఫ్యాక్టరీలో సీఐటీయూ గుర్తింపు యూనియన్ గా గెలిపించుటలో కీలక పాత్ర పోషించాలని సిఐటియుకు ఆయన చేసిన సేవలు శిరస్మరణీయమని వారు అన్నారు మోజెస్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు వారి కుటుంబానికి ఎల్లవేళలా సిఐటియు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడిపాటి శ్రీను వేముల హనుమ రాజు మాజీ సర్పంచ్ విజయ్ మీసాల అంజి తదితరులు పాల్గొన్నారు.



# కోచింగ్ సెంటర్లో మృతులవి నిర్లక్ష్యపుహత్యలే: కుతుబ్




ఆత్మకూర్, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): ఢిల్లీ రాష్ట్ర రాజేంద్రనగర్ ప్రాంతంలోని రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్లో మృతులవి నిర్లక్ష్యపు హత్యలేనని ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ విమర్శించారు. ఆత్మకూరు మార్కెట్ యార్డులో ఏఐవైఎఫ్ పట్టణ కమిటీ సమావేశం జరిగింది. ఆయన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగానే వారు మృతి చెందారని బాధ్యులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బహుళ అంతస్తుల భవనాల్లో కోచింగ్ సెంటర్ల నిర్వహణ విద్య మాఫియా వికృత క్రీడకు అద్దం పడుతుందని ఆరోపించారు. మున్సిపల్ కార్పొరేషన్ నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తులపై చర్య తీసుకోవాలన్నారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తోందని, ఉద్యోగ ఉపాధి కల్పనలో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. నిరుద్యోగుల బలహీనతతో విద్య మాఫియా ఆడుకుంటోందన్నారు. వనపర్తి జిల్లాలను అనుమతి లేని కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం యువకులు ప్రాణాలర్పించారని భగత్ సింగ్, ఆజాద్ చంద్రశేఖర్, రాజ్ గురు, సుఖదేవ్, శ్రీకాంతాచారిల పేర్లను గుర్తు చేశారు. ఇటీవల కేరళలో వర్షం బీభత్సంతో వరదలు, కొండ చరియలు విరిగిపడి ఇప్పటికి 331 మంది మరణించారన్నారు. వారిని ఆదుకునేందుకు ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా నుంచి కనీసం రూ. 10 వేలు విరాళాలు సేకరించి తొమ్మిదో తేదీలోగా పంపాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర కమిటీ ఆదేశించిందని, సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఏఐవైఎఫ్, ఇన్సాఫ్ ఆత్మకూరు మండల కమిటీల ఏర్పాటుకు పట్టణ కమిటీ సహకారం అందించాలని కోరారు. ఆత్మకూర్ పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నాయకులు బి రవి ఎండి వసీం ఎండి యూసుఫ్ ఎండి మహమూద్ పాషా సమీర్ ఇమ్రాన్, డాక్టర్ ఇమ్రాన్, ఖాజా, చరణ్, ఎండి జిలాని, అఫ్రోజ్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): మంధకృష్ణ మాదిగ నేతృత్వంలో గత 30 సంవత్సరాల నుండి ఎస్సి ఏబీసీడీ వర్గీకరణ కోసం సుదీర్ఘంగ కొనసాగుతున్న పోరాటానికి అనుకూలంగా దేశ సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీం కోర్టులో వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువడిన, సందర్భంగా, పెద్దమంధడి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేఖం చేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి వెంకటస్వామి మాజీ మార్కెట్ చైర్మన్ ఎన్. శివశంకర్ కురుమూర్తి మాజీ సర్పంచ్ కె నాగరాజు ఎంఆర్పిఎస్ నాయకులు నత్తి మన్యం ఎంఆర్పిఎస్ కో కన్వీనర్ అర్జునయ్య ఎంఆర్పిఎస్ నాయకులు నత్తి చంద్రయ్యమాజీ సర్పంచ్ మద్దిలేటి మాజీ సర్పంచ్ కుర్మయ్య మాజీ ఎంపీటీసీ ఎం సురేష్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కర్ణాకర్ రాజు అల్వాల రాజు శేఖర్ వెల్టూర్ అంజి రవి గట్టురాజశేఖర్ సాయిబాబా రాజు కృష్ణ స్వామి నరసింహ శివ వెంకటస్వామి శ్రీనివాసులు గోపాల్ మద్దిగట్ల చంద్రయ్య మండలంలోని వివిధ గ్రామాలలోని దండోరా ఉద్యమ సీనియర్ నాయకులు యువకులు పాల్గొన్నారు.



# నేడు నవోదయ ఉచిత టాలెంట్ టెస్ట్

## విక్టరీ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో

ఆత్మకూర్, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని ఆయా గ్రామాల విద్యార్థిని విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు తెలియజేయమనగా విద్యార్థులకు ఉచితంగా విక్టరీ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో అయ్యప్ప కాంప్లెక్స్ లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నవోదయ ఉచిత టాలెంట్ టెస్ట్ ను ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు నిర్వహిస్తామని నవోదయ ఉచిత టాలెంట్ టెస్టులో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థిని విద్యార్థులకు ఫీజులో 75, 50, 20 శాతాల రాయితీ కల్పిస్తామని వికలాంగులకు మరియు అనాధలకు ఉచిత కోచింగ్ ఇస్తామని ఇచ్చి ఇట్టి ఉచిత టాలెంట్ టెస్ట్ ను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని విక్టరీ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ఏ నాగరాజు ఒక ప్రకటన లో తెలిపారు.

# చట్ట సభలలో అసభ్యకరమైన మాటలు సహించరానివి



## రాపోలు నవీన్ కుమార్

నేరేడుచర్ల, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): స్థానిక నేరేడుచర్ల మండల కేంద్రంలో హుజుర్నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ పవిత్రమైన చట్ట సభలో అసభ్యకరమైన మాటలు సహించారనిది ఇలాంటి వాక్యాలు మళ్ళీ పునరావృత్తం కాకుండా చూడాల్సిన బాధ్యత హౌస్ లీడర్ కి ఉంది దానం నాగేందర్ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజల పక్షనా కోరుతున్నాం ఇలాంటి వాక్యాలు సభ్యాసమాజనికి మంచిది కాదు అని శాసనసభలో ఇంత దారుణమైన మాటలు. బిఆర్ యస్ నాయకులపై కోడకా బయట తీరగనీయ్యమని దానంనాగేందర్ బూతులు తిట్టడం ఇది సమాజమా, లేక అడివా, రాష్ట్రాన్ని కాపాడే శాసనసభ్యులు ఇలా మాట్లాడితే ఇక రాష్ట్ర ప్రజల పరిస్థితి ఏంటి.. ఇందుకేనా కాంగ్రెస్ ని గెలిపించింది. ఈరోజు సభ్యసమాజం తలదించుకునేలా శాసనసభలో దానంనాగేందర్ ప్రవర్తన తన బాషా సరళి ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నాయకులు గరిడేపల్లి మండల అధికార ప్రతినిధి రాం సైదులు, గరిడేపల్లి మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఎండీ మన్సుర్ అలీ పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు



పాలకవీడు, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలోని జాన్ పహాడ్ గ్రామంలో అంగనవాడి కేంద్ర పరిధిలో శనివారం రోజున అన్నప్రసాన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పీహెచ్సీ డాక్టర్ రచన మాట్లాడుతూ తల్లిపాలు ప్రాముఖ్యత గురించి గర్భిణీలకు మరియు బాలింతలకు వివరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. అంగన్వాడీ టీచర్స్, వసుంధర, నిర్మల, శైలజ, ఆశా వర్కర్స్, ధనలక్ష్మి, జానకమ్మ, మరియు, గర్భిణీలు, బాధితులు, అంగన్వాడి, ఆయాలు పాల్గొన్నారు.

# నేడే మంత్రులు ఎమ్మెల్యేలు రాక

## మదనాపురం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ



మహబూబ్ నగర్ జిల్లా, ఆగస్ట్ 03 (తీన్మార్ న్యూస్): దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నాయకత్వంలో దేవరకద్ర నియోజకవర్గంలోని పలు ప్రాంతాలను టూరిజం హబ్ గా మార్చేందుకు పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దే ప్రక్రియలో భాగంగా మంత్రులు జిల్లా ఇన్చార్జ్ మంత్రి దామోదర్ రాజనర్సింహ మరియు టూరిజం అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉమ్మడి మహబూబ్ నగర్ కు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి స్థానిక ఎమ్మెల్యే జియంఆర్ ఆధ్వర్యంలో స్టడీ టూరిజంలో భాగంగా దేవరకద్ర నియోజకవర్గంలోని పర్యాటక ప్రదేశాల సందర్శనకు విచేస్తున్నారని మదనాపురం మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం మరియు ఉదయం 11 గంటలకు సరళాసాగర్ ప్రాజెక్టు సందర్శిస్తారు. మధ్యాహ్నం 1:00 కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ పర్యటిస్తారని తెలియజేశారు. కావున కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొండాలని తెలిపారు.

# సోషల్ మీడియా రీల్స్ కోసం ముప్పు తిప్పలు పడుతున్న యువత?.

నల్గొండ: నాగార్జునసాగర్ అనగానే గుర్తుకు వచ్చేది ప్రపంచ పర్యాటక కేంద్రం, వైజాగ్ కాలనీ కానీ ఇప్పుడు నాగార్జునసాగర్ బ్యాక్ వాటర్ ప్రాంతం పోకిరీలకు మరియు ఇంస్టాగ్రామ్ రీల్స్ కు అడ్డాగా మారింది. ఇంస్టాగ్రామ్ మరియు సోషల్ మీడియా వీడియోల కోసం యువత అక్కడకు వచ్చి మద్యం సేవిస్తూ కార్లతో హంగామా చేస్తున్నారు. నీటిలోకి వెళ్లి కార్లతో భయంకరమైన స్టన్స్ చేస్తూ ఇంస్టాగ్రామ్ లలో మరియు ఇతర సోషల్ మీడియాలో మాధ్యమాలలో పోస్టులు పెడుతున్నారు. దీని పై పోలీసులు దృష్టి పెట్టి ఇటువంటి భయంకరమైన సాహసాలు మరలా జరగకుండా చూడాలని పర్యాటకులు, స్థానికులు కోరుతున్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయులపై సీఎం వ్యాఖ్యాలను ఖండించిన దయానంద్



వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ ఉపాధ్యాయుల సమ్మేళనంలో ప్రవేట్ ఉపాధ్యాయుల పై తెలంగాణా రాష్ట్ర సీఎం అనుచిత వ్యాఖ్యాలను పూర్తిగా ఖండిస్తున్నాం. గౌరవ హెూదాలో ఉండి ప్రవేటు విద్యా సంస్థలో విద్యార్థులకు విద్యా బుద్దులు నేరుపే ప్రైవేట్ ఉపాధ్యాయులను ఇంటర్, డిగ్రీలు ఫెయిల్ అయిన వారు విద్యాను బోధిస్తున్నారు అనడం పట్ల ముఖ్యమంత్రికి విద్యాశాఖ పై ఇంత వరకు అవగాహన ఉందని అర్థం చేసుకోవచ్చు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల పై చిలుకు ప్రవేట్ ఉపాధ్యాయుల ఆత్మ గౌరవం దెబ్బ తినేలా సీఎం వ్యాఖ్యాలున్నాయి. 30 వేల ప్రభుత్వ పాఠశాలలో 26 లక్షల విద్యార్థుల విద్యను అభ్యశిస్తున్నారు. 10 వేల ప్రవేట్ పాఠశాలలో 32 లక్షల విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు అంటూన్నారు. సీఎం విద్యాశాఖ అధికారులతో ఒక్కసారి ప్రైవేట్ పాఠశాలలో విద్యను బోధిస్తున్న విద్యా అర్హతలను తెలుసుకోండి ప్రభుత్వాలు మారుతున్నాయి కాని ప్రవేట్ ఉపాధ్యాయులను ఓటు బ్యాంకులా చూస్తున్నారే తప్ప వారి సమస్యల ఏ ప్రభుత్వం మాట్లాడిన దాఖలాలు లేవు. చేసే పనికి తీసుకొనే జీతానికి సంబంధం లేదు. ప్రభుత్వం ఉపాధ్యాయునిగ కొనసాగాలని అంటే డిఎస్సి అనే పరీక్ష అర్హత టెస్ట్ ద్వారా మెరిట్ బేస్ ప్రకారం ఉద్యోగం ఇస్తారు.ప్రభుత్వ మరియు ప్రవేట్ ఉపాధ్యాయులకు డిఎస్సి పరీక్షలో మాత్రమే వ్యాత్యాసం.ప్రవేట్ పాఠశాలలో కూడా గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ చదివిన వారు ఉన్నారు ఆ విషయాన్ని సీఎం గ్రహించాలి. ప్రస్తుత పోటీ ప్రపంచం లో మనుషులు ఎక్కువ జాబ్ లు తక్కువ కుటుంబ భారం మోస్తూ నోటిఫికేషన్ లపై స్పష్టత ఉండనప్పుడు రిజర్వేషన్ లో మార్కులు పోయిన అన్ని అర్హత లు ఉండి జాబ్ రాని వారు ప్రవేట్ విద్యా సంస్థ లో విద్యా బోధన ద్వారా విద్యార్థులను నేడు సమాజాని ఉన్నత వ్యక్తులు తీర్చిదిద్దు తున్నారు. మరి ప్రదానంగా వారి పిల్లలు ఎక్కడ చదువుతున్నా రని ఆత్మ పరిశీలన చేసుకోవాలని తెలిపారు. ఉన్నత భాద్యత హెూదాలో ఉండి సీఎం మాట్లాడటం సరికాదు వీలైతే ప్రైవేట్ ఉపాధ్యాయులకు సహాయం చెయ్యండి. డిగ్రీలు చేత పట్టుకొని ప్రభుత్వం మీద ఆధార పడకుండా నాలుగు గోడల మధ్య జీవితాలని ప్రవేట్ ఉపాధ్యాయులు వెళ్ళదిస్తున్నారని తీన్మార్ పత్రిక ముఖంగా సిఎం రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను కంటెస్టడ్ స్వతంత్ర ఎంఎల్ఏ అభ్యర్థి ఖండించారు.

# తెలంగాణలో తెలుగుదేశం పార్టీని బలోపితం చేయండి

### చంద్రబాబుకు విజ్ఞప్తి చేసిన టిటిడిపి రాష్ట్ర కార్యదర్శి



పెబ్బేరు, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలసి తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాలు, తెలుగు దేశం పార్టీ జెండా దిమ్మలు శిధీలవస్థలో ఉన్నాయి కనుక తమరు తక్షణమే స్పందించి ఎన్టీఆర్ విగ్రహాలను తెలుగు దేశం పార్టీ జెండా దిమ్మలను పునర్మించి గ్రామాలలో పండగ వాతావరణాన్ని నింపాలని తెలంగాణ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఎస్.రామన్ గౌడ్ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రము లో అన్ని గ్రామాలలో తెలుగు దేశం పార్టీ క్యాడర్ చెక్కు చెదరలేదు నాయకత్వం లోపం కారణంగా కార్యకర్తలలో నిరు ఉచ్చాహం కలిగిఉంది. కనుక తమరు తెలంగాణా రాష్ట్రములో పర్యటించి హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయం లో వారం లో ఒకరోజు సమయం కేటాయించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఇప్పటికి పార్టీ పై అభిమానంతో తమరి నాయకత్వం పై నమ్మకం తో ద్వితీయ స్థాయి నాయకులు ఇప్పటికి పార్టీలో కొనసాగుతున్నారు వారిని గుర్తించి సమాచారం సేకరించి రాష్ట్ర ప్రధాన కార్య వర్గంలో మరియు అన్ని అనుబంధ సంఘాలలో సరైన గుర్తింపు (పదవులు) లలో అవకాశం కలిప్పిస్తే పార్టీని ప్రతిష్టటం చేయడం కోసం కృషి చేయడానికి సిద్దంగా ఉన్నారు. తమరు ఎన్టీఆర్ భవన్ తెలుగు దేశం రాష్ట్ర కార్యాలయంలో హైదరాబాద్ ద్వితీయ స్థాయి నాయకుల బయోడేటాలను తెసుకొని తమరే స్వయంగా పరిశీలించి వివిధ పదవులలో అవకాశాలు కలిపించాలి. ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ద్వితీయ స్థాయీ నాయకులకు తమరు సమయం కేటాయించి ప్రతి నెలలో 2 లేదా 3 రోజులు ద్వితీయ స్థాయీ నాయకులను తమరు పిలిపించుకొని మాట్లాడే అవకాశం కలిపిస్తే వారిలో ఉచ్చహం పెరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో పార్టీని ప్రతిష్ట పరిచడంలో బాగంగా సమర్గావంతమైన నాయకుడిని రాష్ట్ర అధ్యక్షునిగా నియామకం చేసి తెలుగు దేశం పార్టీ అన్ని అనుబంధాల రాష్ట్ర స్థాయీ అధ్యక్షులను, అన్ని జిల్లాల అధ్యక్షులను నియమించి తద్వారా రాష్ట్రంలో పార్టీ ని పూన నిర్మాణంలో బాగంగా గ్రామా స్తాయీ నుంచి నిక్కసైన తెలుగు దేశం పార్టీ కార్యకర్తలను సమీకరించి గ్రామస్తయీ నుంచి రాష్ట్ర స్తాయీ వరకు పునర్నిమానం చేయవలసిందిగా తమరికి మనవి చేస్తున్నాను

# నరేంద్ర మోధీ, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం : ఆర్. లోకనాథ్ రెడ్డి




వనపర్తి నియోజకవర్గం, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): 30 సంవత్సరాల అలుపెరుగని పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితం, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అని, వనపర్తి జిల్లా మాజీ జెడ్పి చైర్ పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డిఅన్నారు. శుక్రవారం పెద్దమందడి మండలం, వెలటూరు గ్రామ బస్టాండ్ కూడలిలో ఎస్సీ, ఎస్టీ, రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ డిఎస్.మహేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బిజెపి పార్టీ పెద్దమందడి మండల అధ్యక్షుడు కె. తిరుపతయ్య పాల్గొని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం చేసి, బాణసంచతో స్వాగతం పలుకుతూ, డప్పు వాయిద్యాలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్. లోకనాథ్ రెడ్డి మాట్లాడుతూ, 70 సంవత్సరాల ఆకాంక్షల, 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో, కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ మేరకు, సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు కోసం కమిటీ వేసి వేగవంతం చేసిన మోదీకి ధన్యవాదాలు, తెలుపుతున్నామన్నారు. మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల అలుపెరుగని పోరాటం ఈ విజయాన్ని చేకూర్చుతుందని, చెప్పారు. సీనియర్ దళిత కాంగ్రెస్ నాయకులు డి ఎస్. మహేష్ మాట్లాడుతూ, మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాల అలుపెరుగని పోరాట ఈ విజయాన్ని చేకూర్చుతుందని డి.ఎస్.మహేష్ మాదిగ హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్ ఫలాలు అందరికీ పంచడమే సుప్రీంకోర్టు తీర్పు ఉద్దేశమని డిఎస్.మహేష్ అన్నారు. 30 సంవత్సరాల తమ జాతి కోసం పోరాటం చేసిన, ఎన్నో కష్ట, నష్టాలను ఎదుర్కొని భారత ప్రధాని నరేంద్రమోదీ ని సైతం ఒప్పించి, తమ సామాజిక వర్గాల మీటింగ్లో భాగంగా నరేంద్ర మోదీ నోటితో, ఎస్సీ వర్గీకరణ ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి, అతి త్వరలో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చేసి, మాట తీసుకొని ఈరోజు సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు ఎలాంటి ఆటంకం లేకుండా తీర్పు తీసుకువచ్చిన, రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కూడా సంఘీభావం తెలపడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. మహా నాయకుడు, దళితుల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి మందకృష్ణ మాదిగ అని డిఎస్. మహేష్ అన్నారు. బిజెపి మండల అధ్యక్షుడు కె. తిరుపతయ్య మాట్లాడుతూ, సమాజంలో అన్ని వర్గాలు రాజ్యాంగ పాలనను సమానంగా పంచుకోవాలని నరేంద్ర మోదీ ప్రభుత్వం అందరికీ న్యాయం చేసేందుకు ముందుకు వెళుతుందని ఏసుప్రభు తీర్పు ఉదాహరణ అని కె.తిరుపతయ్య అన్నారు. సామాజిక న్యాయానికి కట్టుబడి బిజెపి ప్రభుత్వం మోదీ నాయకత్వంలో, ఈ ఉద్యమానికి మద్దతు తెలిపారని మాదిగల ఉద్యమ స్ఫూర్తిఎంతో గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో, పెద్దమందడి మండల ప్రధాన కార్యదర్శి చినగుంట రాములు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు రవి, మండల కోశాధికారి సురేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.యాదయ్య, దయ్యాల రమేష్, నరాల అర్జున్, కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షులు నరాల విజయ్ కుమార్, చిత్తూరు కృష్ణారెడ్డి (జేసీ ప్రభాకర్ రెడ్డి), గొంది భాస్కర్ రెడ్డి, సాకలి యాదయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఎస్.రమేష్, డిఎస్.మాణిక్ వర్మ, గుండెల ఆంజనేయులు, దిండు చిట్టి (అశోక్), నక్కల భాస్కర్, ఎన్. నాగభూషణ్, డి. నాగన్న, డి.అశోక్, నరాల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# 51 అనధికార గృహ నిర్మాణాల గురించి సమావేశం

రామగిరి : రామగిరి తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం పేట రెవెన్యూ గ్రామ శివారులో గల సింగరేణి భూసేకరణ క్రింద ఎ. 88.20 గుం.ల భూమిలో ఎలాంటి అనుమతి లేకుండా నిర్మించిన (51) అనధికార నిర్మాణాల గురించి అధికారులతో మంథని ఆర్డిఓ వి హనుమా నాయక్ సమావేశం నిర్వహించారు. (51) అనధికార నిర్మాణాలు బుధవారం పేట రెవెన్యూ గ్రామ శివారులో గల రాజాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో నిర్మించినందున రామగిరి ఎంపీడీఓ పంచాయితి కార్యదర్శిని ప్రశ్నించి, ఎటువంటి చర్యలు తీసుకున్నారో, ఎటువంటి అనుమతి లేకుండా గృహాలు నిర్మాణాలు చేసినందున వారి వద్ద ఆధారాలు ఎం ఉన్నాయో మొఖా పరిశీలన చేయలనీ, రామగిరి ఎంపీడీఓను పంచాయితి కార్యదర్శిని ఆదేశించారు. అలాగే ఎ. 88.20 గుం.ల భూమిలో ఎ.5.08గుం.లు కాకుండా మిగితా భూమి సింగరేణి అదీనములో ఉన్నదని సింగరేణి అధికారులు తెలిపారు. అలాగే గ్రామానికి సంబంధించిన అన్ని సమస్యల పై అవగాహన కలిగి ఉండాలని, ఆర్డీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమము లో తహసిల్దార్ బి.రాంచందర్ రావు, రామగిరి ఎస్సై కె సందీప్, నాయబ్ తహశీల్దార్ వై మానస, ఎస్ ఓ-టు జిఎం జి రఘుపతి, సీనియర్ ఎస్టేట్ అధికారి కె ఐలయ్య,ఆర్ జి-3 ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ లక్ష్మి నారాయణ, స్టేట్ అధికారి శ్యామల, ఎంపీఓ డి షబ్బీర్ పాషా, రామగిరి, మండల గిర్ధవార్లు మహేష్ బాబు, నిహారిక, పంచాయితి సెక్రటరీ, బుధవారం పేట సిహెచ్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

### ఆత్మకూరు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

ఆత్మకూరు, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట ఆత్మకూర్ స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై నరేందర్ మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుంచి మీ అకౌంట్ కు సంబంధించి వచ్చే ఫోన్ కాల్స్ ని నమ్మవద్దు,అపరిచిత వ్యక్తుల ఫోన్ చేసి ఓటిపి వివరాలు అడిగితే చెప్పవద్దు, వాట్సప్





గ్రూపులో వచ్చే ఏపీకె ఫైల్స్ ని ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవద్దు, మీకు లాటరీ తగిలిందని మీ అకౌంట్ కు సంబంధించి వివరాలు తెలుపండి అని అంటే నమ్మవద్దు, మీ ఆధార్ కార్డు లేదా మీ క్రెడిట్ కార్డు లేదా మీ బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేస్తున్నామని అప్డేట్ గురించి మిమ్మల్ని ఎవరైనా అపరిచిత వ్యక్తులు సంప్రదిస్తే నమ్మవద్దు. ఫేక్ అప్ లాంటి నకిలీ ఆప్ లో పెట్టుబడులు పెట్టరాదు, హెల్ప్ లైన్ నెంబర్లు కోసం గూగుల్ లో ఆన్లైన్లో సెర్చ్ చేయరాదు వంటి పలు ముఖ్య అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏఎస్ఐ రోషన్న, కానిస్టేబుల్ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన వ్యక్తుల కుటుంబ సభ్యులకు చల్లా పరామర్శ





పరకాల, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): దామెర మండలం దుర్గంపేట, దామెర గ్రామాల్లో ఇటీవలే మృతిచెందిన పత్తి గంగరాములు, వర్కుటి చేరాలు కుటుంబాలను శనివారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దామెర గ్రామంలో కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న సాక్షి విలేకరి హింగె అరవింద్,బిఆర్ఎస్ నాయకులు,మాజీ వార్డు సభ్యులు ఇమ్మడి సంజీవ గారిని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు.ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



ములుగు, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు రెవెన్యూ కలెక్టర్ మహేందర్ జి, ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి, జిల్లా వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని వాటికి సంబంధించిన సందేశాలను, స్టాల్స్ ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ వేడుకలను తంగేడు మైదానంలో నిర్వహించాలని నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేయాలని అధికారును ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అప్పయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# మండల అభివృద్ధికి కలిసికట్టుగా పని చేద్దాం

### శిలాఫలకంపై ఎమ్మెల్సీ పేరు లేనందున బిజెపి, కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ



నర్వ, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గ పరిధిలోని నర్వ మండల కేంద్రంలో శనివారం రోజు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మహబూబ్నగర్ పార్లమెంట్ ఎంపీ డీకే అరుణమ్మ మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి విచ్చేశారు.ఈ సందర్భంగా పాలమూరు పార్లమెంట్ సభ్యులు డీకే అరుణమ్మ మాట్లాడుతూ శిలాఫలకంపై కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ పేరు ఎందుకు పెట్టారంటూ బిజెపి నాయకుల ఘర్షణ ఎమ్మెల్సీ కెవియన్ రెడ్డి పేరు లేనందువలన ప్రోటోకాల్ ప్రకారం ఎందుకు పాటించలేదంటూ డీకే అరుణమ్మ మక్తల్ నియోజకవర్గం శ్రీహరిపై ఫైర్ అయ్యారు బిజెపి కాంగ్రెస్ పార్టీ నాయకుల రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది పోలీసుల జోక్యంతో సద్దుమణిగిన ఇరు వర్గాల మధ్య ఘర్షణ దీంతో అక్కడ కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది అనంతరం స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విత్తనాల ఎరువుల పురుగుల మందుల షాపును మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం నుంచి వచ్చే ప్రతి పథకం తెలంగాణలో అమలు అవ్వాలని అందుకోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గంజాయి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### జిల్లా ఎక్సైజ్ అధికారి చంద్రశేఖర్



హనుమకొండ, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): గంజాయి రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని జిల్లా ఎక్సైజ్ అధికారి చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో గంజాయికి వ్యతిరేకంగా రూపొందించిన డోర్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. నవ సమాజ నిర్మాణం కోసం జరిగే పోరాటంలో యువత భాగస్వామ్యం కావాలని చెడు వ్యసనాలకు లోనై జీవితాలను కోల్పోవద్దని, మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని వృధా చేసుకోవద్దని, గంజాయి డ్రగ్స్ కు అలవాటు పడితే సర్వస్వం కోల్పోతారని, చిన్న వయసులోనే మాదక ద్రవ్యాలకు అలవాటు పడి, మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉందని, బాగా చదివి జీవితంలో ఏదైనా ఉన్నత స్థాయిలో ఉంటే తల్లిదండ్రులు వారి మీద పెట్టుకున్న అసలు నెరవేర్చడం కోసం కృషి చేయాలని, కోరారు. కొంతమంది కావాలని యువతను నాశనం చేయడం కోసమే వారి వ్యాపారాన్ని పెంపొందించుకోవడం కోసం గంజాయి డ్రగ్స్ అలవాటు చేస్తున్నారని, అలాంటి వాటికి వ్యతిరేకంగా యువత ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డీ తిరుపతి, జిల్లా కమిటీ సభ్యులు మాటూరు సతీష్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుంది

## శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల, ఆగస్టు 03 (తీన్మార్ న్యూస్): పరకాల నియోజకవర్గంలోని అనారోగ్యానికి గురై చికిత్స పొందిన పరకాల టౌన్, పరకాల మరియూ నడికుడా మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన 100 మంది లబ్ధిదారులకు 19లక్షల 57వేల 900రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మరియు 6 గురు లబ్ధిదారులకు 6లక్షల 696 రూపాయల విలువగల కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ చెక్కులను పరకాల పట్టణ కేంద్రంలోనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం సహాయ నిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు ఇబ్బందులుగా ఉన్న ప్రతి పేదవాడి ఆదుకోవాలనే సంకల్పంతో గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా మంజూరు చేసి అందించిన సీఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు.

# రుణమాఫీ కోసం తిప్పలు

**- అర్హులమైనా రుణమాఫీ కాలే**

**- వ్యవసాయ కార్యాలయం ఎదుట అన్నదాతల బారులు**

**- బ్యాంకుల ఎదుట ఆందోళనలు**



రెంజల్/మాక్లూర్: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్దిదారులందరికీ రుణమాఫీ చేయాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ.. అన్ని అర్హతలు ఉండి కూడా అధికారుల నిర్లక్ష్యంతో మాఫీ కాకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. రుణమాఫీ కాని సంగారెడ్డి జిల్లా రైతులు వ్యవసాయ కార్యాలయం ఎదుట బారులు తీరారు. నిజామాబాద్ జిల్లాలో బ్యాంకులు, సొసైటీల ఎదుట బైటాయించి ఆందోళనలు చేపట్టారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్‌లో అధికారుల తప్పిదం వల్లనే తమకు రుణమాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ బ్యాంకు ఎదుట రైతులు శుక్రవారం బైటాయించారు. అర్హులైన సన్న, చిన్న కారు రైతులకు రుణమాఫీ రాకపోవడానికి అధికారులే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం మొత్తంలో కెనరా బ్యాంకులో మాత్రమే ఇలాంటి తప్పిదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఆర్‌ఎం వచ్చేవరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తి లేదని, అవసరమైతే అధికారులను నిర్బంధిస్తామని భీష్మించి కూర్చున్నారు. రైతన్నలు లేకపోతే బ్యాంకులు ఎలా పనిచేస్తాయని వారు ప్రశ్నించారు. బ్యాంకు మేనేజర్ నాగనాథ్ రైతుల వద్దకు వచ్చి రైతులకు సర్ది చెప్పే ప్రయత్నం చేయగా.. వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులను రప్పించాలని రైతులు పట్టుపట్టారు. ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించేలా చర్యలు తీసుకునే వరకు తాము ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. త్వరలోనే బ్యాంకుల్లో జరిగిన తప్పిదాల గురించి సరిచేసి ప్రతి రైతుకు రుణమాఫీ అందేలా చర్యలు తీసుకుంటామని బ్యాంకు మేనేజర్ నాగనాథ్ హామీ ఇవ్వడంతో వారు శాంతించి ఆందోళన విరమించారు.

సొసైటీ అధికారుల నిర్లక్ష్యంతో రుణమాఫీ వర్తించలే

శుక్రవారం 'నవతెలంగాణ' పత్రికలో 'సొసైటీ అధికారుల నిర్లక్ష్యం' అనే శీర్షికతో వచ్చిన వార్తకు స్పందనగా రుణమాఫీ కాని రైతులు ప్రాథమిక సహకార సంఘం వద్దకు వచ్చి ఆందోళన చేశారు. సొసైటీ కార్యదర్శి సంతోష్‌ను రైతులు నిలదీశారు. 'ఏం చేయమంటారు' అంటూ కార్యదర్శి దబాయించడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ లోన్ కార్యదర్శి కట్టాలంటూ నినాదాలు చేశారు. కొద్దిసేపటికి సొసైటీ ప్రస్తుత ఇన్‌ఛార్జి చైర్మెన్ అశోక్ కలుగజేసుకొని రుణమాఫీ రాని రైతుల లిస్ట్ ఉన్నతాధికారులకు పంపిస్తున్నామని రైతులను శాంతింపజేశారు. తాము రుణమాఫీకి అర్హులమైనప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో ఏమి చేయాలో తెలియని పరిస్థితి ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అర్హులైన రైతులకు న్యాయం చేయకుంటే సంబంధిత మంత్రిని, సీఎంను కలవడానికైనా సిద్ధంగా ఉన్నామని రైతులు అంటున్నారు.

వ్యవసాయ కార్యాలయం ఎదుట బారులు

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలో రెండో విడతలోనూ రుణమాఫీ జరగని రైతులు శుక్రవారం వ్యవసాయ అధికారి కార్యాలయానికి పెద్ద ఎత్తున తరలివచ్చారు. సంబంధిత శాఖ అధికారి మాత్రం రైతులకు అందుబాటులో లేరని, ఇదేంటని అడిగితే జిల్లా కేంద్రంలో సమావేశంలో ఉన్నానంటూ చెబుతున్నారని పుల్కల్ గ్రామానికి చెందిన రైతు బెస్త రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ జరగని రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో అధికారులు అందుబాటులో లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఆరేండ్ల నుంచి తనకు రైతుబంధు కూడా రావడం లేదని రైతు రాజు వాపోయాడు. ఈ విషయాన్ని పలుమార్లు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయిందన్నారు.

# పీఆర్సీ ఎప్పుడు...

హైదరాబాద్: ప్రభుత్వం ఉపాధ్యాయ, ఇతర ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌కు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ మాజీ మంత్రి బీఆర్ ఎమ్మెల్యే హరీష్‌రావు లేఖాస్త్రం సంధించారు. ఇప్పుడు ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధ్యాయుల పదోన్నతులను సులభతరం చేసింది తమ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ప్రమోషన్స్ పొందిన ఉపాధ్యాయ, ఉద్యోగులతో సీఎం రేవంత్ సమావేశం అయ్యారు. అంతకంటే ముందే ఈ సమస్యలపై స్పందించాలని హరీష్ డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ ఇచ్చిన పిఆర్సి కంటే గొప్పది ఇస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కర్ణాటకలో కొత్త పిఆర్సీ ఇప్పటికే అమలులోకి వచ్చింది, తెలంగాణలో మెరుగైన పిఆర్సి ఎప్పటి నుంచి అమలుచేస్తారో చెప్పాలని హరీష్ ప్రశ్నించారు. "మీరు మీ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం కనీసం పెండింగ్‌లో ఉన్న 4 డిఎలు ఎప్పుడు ఇస్తారో చెబితే అందరూ సంతోషిస్తారు. న్యూ పెన్షన్ స్కీం స్థానంలో ఓల్డ్ పెన్షన్ స్కీం తీసుకు వస్తామన్నారు. ఎప్పటి నుంచి అమలులోకి వస్తుందో సభలో ప్రకటించాలి" అని హరీష్‌రావు డిమాండ్ చేశారు. సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని మాట ఇచ్చారు. 8 నెలలు అయినా ఆ ఊసేలేదు. వారి సమస్యను ఎప్పుడు తీరుస్తారో సభాముఖంగా ప్రకటించండి. పాఠశాలలకు స్కావెంజర్స్‌ను అనుమతిస్తామన్న మీ హామీని ఎప్పుడు కార్యరూపంలోకి వస్తుందో చెప్పండి. పాఠశాలలకు ఉచిత విద్యుత్‌తోపాటు మరికొన్ని సమస్యలు ఉన్నాయి వాటినీ పరిష్కరించాల్సి." అని తన లేఖలో పేర్కొన్నారు హరీష్‌రావు. బదిలీ అయ్యి ఇప్పటివరకూ ఆ బడిలో చేరని ఎస్.జీ.టి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలన్నారు హరీష్. బదిలీలతో ఖాళీ అయిన పాఠశాలలో అవసరమైన మేరకు విద్యావాలంటీర్లను నియమించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం పథకానికి సంబంధించిన పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని లేఖలో తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం వర్కర్ల వేతనాలు కూడా పెంచుతామి చెప్పారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన పాఠశాల విద్యార్థులకు ఉదయం పూట ఇచ్చే టిఫిన్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. మరోవైపు ప్రమోషన్ వచ్చిన ఉద్యోగ ఉపాధ్యాయులతో నేరుగా మాట్లాడబోతున్న సీఎం పై సమస్యలకు పరిష్కారాన్ని చూపించాలి అన్నారు హరీష్. అదే టైంలో ఇప్పుడు తమవిగా చెప్పుకుంటున్న కొన్ని అంశాలు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయాలని గుర్తు చేశారు. 10,468 పండిత, పి.యిటీ పోస్టుల అప్ గ్రేడేషన్‌కు గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వమే అన్ని రకాల అనుమతులు ఇచ్చిందన్నారు. సర్వీసురూల్స్ 11, 12 మార్చామని కొత్తగా 2,3, 9,10 జి.ఓలు తీసుకొచ్చామన్నారు. 2023 సెప్టెంబర్ 18 నాడు కాళేశ్వరం జోన్ 1లో 1050 గజిటెడ్ ప్రధానోపాధ్యాయ ప్రమోషన్లు ఇచ్చామన్నారు. ప్రాథమిక పాఠశాలలకు 10,000 ప్రధానోపాధ్యాయ పోస్టులను మంజూరు చేశామన్నారు. ప్రస్తుత ఉపాధ్యాయుల పదోన్నతులకు, బదిలీలకు కూడా గతప్రభుత్వమే లాంఛనాలు పూర్తిచేసిందన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం మొదటి దఫా 43 శాతం, రెండోసారి 30 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చామన్నారు. కరోనాతో కష్టాల్లో ఉన్నప్పటికీ 30 శాతం పి.ఆర్.సి ప్రకటించామని తెలియజేశారు.

# నాగార్జున సాగర్ 4.94లక్షల క్యూసెక్కుల భారీ వరద

నాగార్జున సాగర్ జలాశయానికి భారీగా వరద కొనసాగుతున్నది. ప్రస్తుతం డ్యామ్‌కు ఇన్‌ఫ్లో 4.94 లక్షల క్యూసెక్కులుగా ఉన్నది. ప్రస్తుతం అవుట్ ఫ్లో 27,238 క్యూసెక్కులుగా ఉన్నది. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 563.60 అడుగులు ఉన్నది. డ్యామ్ నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు కాగా..



ప్రస్తుతం నీటి నిల్వ 240.83 టీఎంసీలుగా ఉన్నది. సాగర్ కుడి కాలువకు 6,324 క్యూసెక్కులు.. ఎడమ కాలువకు 1418, ఎల్ఎల్‌బీసీ (ఏఆర్ఎంపీ)కి మరో 1800 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. మరో వైపు జూరాల ప్రియ దర్శిణి డ్యామ్‌కు సైతం వరద ప్రవాహం కొనసాగుతున్నది. జలాశయానికి 2.90లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. ప్రస్తుతం జలాశయం నుంచి 2,66,192 వరదను దిగువకు వదులుతున్నారు. స్పిల్‌వే నుంచి 2,45,750 క్యూసెక్కులు, పవర్‌హౌస్ నుంచి 17,782 క్యూసెక్కులు విడుదలవుతున్నది. జలాశయం నీటిమట్టం 7.991 టీఎంసీలకు గాను ప్రస్తుతం 4.284 టీఎంసీల నిల్వ ఉన్నది.

# గౌరవెల్లికి మంచి రోజులు...

మెదక్: మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని గోదావరి జలాలు తీసుకొచ్చి సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా చేపట్టిన గౌరవెల్లి ప్రాజెక్టుకు మహర్దశ పట్టనుంది. గౌరవెల్లి ప్రాజెక్ట్‌తో పాటు ఎస్ఆర్ఎస్పీ - ఐఎఫ్ఎఫ్? సీలోని ప్యాకేజీ నంబర్ -7 లోని పెండింగ్ పనులు పూర్తి చేయడానికి రూ.437 కోట్లు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో గౌరవెల్లి ప్రాజెక్టును 1.45 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించాలని ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ ఆర్ సీఎంగా ఉన్న సమయంలో పనులు మొదలయ్యాయి. 2014 లో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రాజెక్టు రీ డిజైన్ చేసి సామర్థ్యాన్ని 8.2 టీఎంసీలకు పెంచింది.రీడిజైన్ తో ప్రాజెక్టు సామర్థ్యం పెంచడంతో గౌరవెల్లి ప్రాజెక్టు కోసం మొత్తం 3,919 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించారు. గత ప్రభుత్వంలో పనులన్నీ పూర్తి కాకపోవడంతో కాంగ్రెస్? ప్రభుత్వం మళ్లీ నిధులు కేటాయించి ప్రాజెక్టును కొనసాగిస్తున్నది. ఈ ప్రాజెక్టు పూర్తయితే మూడు జిల్లా పరిధిలోని 104 గ్రామాల్లోని లక్షా ఆరు వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. అందులో హుస్నాబాద్? నియోజకవర్గంలోని 57,852 ఎకరాలు సస్యశ్యామలం కానుంది. ప్రాజెక్టు పనుల కోసం నిధులు కేటాయించిన సహచర మంత్రులు, సీఎం రేవంత్? రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్? ధన్యవాదాలు తెలిపారు.గౌరవెల్లి ప్రాజెక్ట్ కోసం నిధుల కేటాయింపులో పనుల్లో వేగం పుంజుకోనుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే రిజర్వాయర్ పనులు మొదలయ్యాయి. 13.07.2007 న ఈ ప్రాజెక్ట్ ను ఎస్ఆర్ఎస్పి రెండవ దశ లో వరద ప్రవాహం కాలువ ప్రాజెక్టు కింద పనులు చేపట్టడానికి రూ.913.15 కోట్ల రూపాయల తో పనులు చేపట్టడానికి నాటి ప్రభుత్వం పరిపాలన అనుమతులు ఇచ్చింది. సంబంధిత రిజర్వాయర్ కాలువ పనులు చేపట్టడానికి ప్యాకేజీ -7 లో రూ. 278.58 కోట్ల రూపాయలను సమకూర్చింది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన భూమి - 3919 ఎకరాలు కాగా ,సేకరించిన భూమి 1676 ఎకరాలు, సేకరించవలిసిన మిగులు భూమి 2243 ఎకరాలు గా ఉంది. ప్రస్తుతం ప్రాజెక్ట్ లో సీడీ అండ్ సీఎం పనులు పెండింగ్ లో ఉన్నాయి.గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తయితే లక్షా ఆరు వేల (1,06,000 ) ఎకరాలకు సాగునీరు అందనుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో ( అక్కన్నపేట, హుస్నాబాద్, కోహెడ, సైదాపూర్, చిగురుమామిడి, భీమదేవరపల్లి మండలాల పరిధిలో) 57,852 ఎకరాలు , స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో (వేలేరు, ధర్మసాగర్, ఖాజీపేట, చిల్ పూర్, స్టేషన్ ఘన్ పూర్, రఘునాథపల్లి, జాఫర్ గఢ్ మండలాల పరిధిలో) 48,148 ఎకరాలకు సాగునీరు అందనుంది. గౌరవెల్లి ప్రాజెక్ట్ లో ఉన్న రెండు ప్రధాన కాలువల్లో కుడి కాలువ ద్వారా 90,000 ఎకరాలు , ఎడమ కాలువ ద్వారా 16 వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. గౌరవెల్లి ప్రాజెక్టు నుంచి మూడు జిల్లాల పరిధిలోని 104 గ్రామాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టు ట్రయల్ రన్ నిర్వహించారు.హుస్నాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టుల లిస్ట్ లో గౌరవెల్లి ప్రాజెక్టు చేర్చారు. ఈ క్రమంలో 2023 మార్చి 2వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లు గౌరవెల్లి ప్రాజెక్టు సందర్శించి ప్రాజెక్టును ప్రారంభించింది. కాంగ్రెస్ ప్రభుత్వమే..పూర్తి చేసే ది కాంగ్రెస్ ప్రభుత్వమే అని వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీ మేరకు ప్రాజెక్టు నిధులు కేటాయించారు. ఇదిలా ఉంటే ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో వరస సమీక్షా సమావేశాలు నిర్వహించారు.

# నూతన చట్టాలతో మహిళలకు మరింత రక్షణ..

సిద్దిపేట : మహిళలు మౌనం వీడితే విజయం సాధించినట్లే. మహిళలు మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి..ర్యాగింగ్, ఇవిటిజింగ్, ఏదైనా అవమానానికి గురి అయినట్లయితే వెంటనే జిల్లా షీటీమ్ వాట్సాప్ నెంబర్ 8712667434 కాల్ చేయాలి. మౌనం వీడితే మహిళా గెలిచినట్లే మౌనంగా ఉండి కష్టాలు కోరి తెచ్చుకోవద్దు. సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని పోలీసు కమిషనర్ డాక్టర్ అనురాధ అన్నారు. సిద్దిపేట జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసాజిల్లాలోని హాట్స్పాట్ వద్ద షీటీమ్స్ తో నిరంతరం నిఘా..ఈవెటీజర్స్ 15 మందిని పట్టుకొని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.15 ఈ పెట్టి కేసులు, నమోదు చేయడం జరిగిందిహాట్స్పాట్ 32షీటీమ్స్ బృందాలు హాట్స్పాట్ 121 సార్లు సందర్శించడం జరిగింది.షీ టీమ్స్ 25 వివిధ ప్రదేశాలలో కాలేజీలలో అవేర్నెస్ కల్పించడం జరిగింది.సిద్దిపేట జిల్లాలో సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, డివిజన్లవారీగా షీటీమ్స్ పనిచేయుడం జరుగుతుంది.సిద్దిపేట జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై నూతన చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది.మహిళా పోలీస్ స్టేషన్, స్నేహిత మహిళా కౌన్సిలింగ్ సెంటర్, భరోసా సెంటర్, కు కౌన్సిలింగ్ గురించి వచ్చే మహిళల ఉపాధి లేనివారికి ఉపాధి కలిగించడం గురించి పోలీస్ కమిషనర్ మేడం గారు ఆసక్తిగల 52 మంది మహిళలకు సిద్దిపేట పట్టణం కోటిలింగాల టెంపుల్ ఆవరణలో ఉన్న ఆంధ్ర బ్యాంక్ వారి యొక్క సహకారంతో నిర్వహిస్తున్న శిక్షణా కేంద్రంలో ఎంబ్రాయిడింగ్, టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర వాటిపై శిక్షణ ఇప్పించడం జరుగుతుందని అన్నారు.

జూలై 1 నుండి భారత దేశ వ్యాప్తంగా నూతన చట్టాలు అమలు చేయడం జరుగుతుంది సంబంధిత బాధితులకు మహిళలకు పిల్లలకు నూతన చట్టాలు అండగా మరియు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. నూతన చట్టాలలో నేరస్తులకు కఠిన శిక్షలు అమలు చేయడం జరుగుతుంది. మహిళలు బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీటీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. మహిళల, బాలబాలికల, విద్యార్థిని, విద్యార్థులకు, రక్షణగా నిలుస్తూ సేవలు అందించడం జరుగుతుంది, ఏదైనా ఫోన్ వస్తే వెంటనే సంఘటన స్థలానికి చేయుచున్నారు, గుర్తించిన హాట్స్పాట్ వద్ద మరింత నిఘా ఉంచడం జరుగుతుంది. హాట్స్పాట్స్ ప్రదేశాలలో సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షించాలని, పనిచేయకపోతే వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు రిపేర్ చేయాలని సూచించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. మహిళలు బాలికలు విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు

# తెలంగాణలో భూములు కొన్నవాళ్లకి గుడ్ న్యూస్!

తెలంగాణలో భూములు, ఖాళీ స్థలాలు, నివాస గృహాలని కొన్న వారికి గుడ్ న్యూస్. ఎందుకంటే వీటి మార్కెట్ విలువను పెంచాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భావిస్తుంది. అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలు, ప్రాంతాల వారీగా నివేదికలు సిద్ధం చేసినట్లు సమాచారం తెలుస్తుంది. ఈ నివేదికలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష చేసి అనుమతి ఇవ్వనున్నారు. ఆయన పర్మిషన్ కనుక ఇస్తే ఇక ఇన్వెస్టర్లకి పండగే. ఎందుకంటే ప్రాపర్టీల మార్కెట్ విలువ పెరుగుతుంది. కమర్షియల్ ఏరియా, నాన్ కమర్షియల్ ఏరియా ఇలా ప్రాపర్టీని డివైడ్ చేసి మార్కెట్ వాల్యూని డిసైడ్ చెయ్యనున్నారు. గతంలో నాన్ కమర్షియల్ ఏరియాగా ఉండి ఇప్పుడు అక్కడ కమర్షియల్ గా డెవలప్ అయి ఉంటే స్థలాల మార్కెట్ విలువను పెంచేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం తెలుస్తోంది.

భూములు, అపార్టుమెంట్ల రిజిస్ట్రేషన్ వాల్యూని పెంచేందుకు కూడా ప్రభుత్వం రెడి అయింది. ఖాళీ స్థలాల రిజిస్ట్రేషన్ మార్కెట్ వాల్యూ, ఓపెన్ మార్కెట్ విలువను రెండిటినీ బేరీజు వేసుకుని మార్కెట్ వాల్యూని పెంచే అవకాశం ఉంది. ఓపెన్ ప్లాట్ల రేట్లు ఎక్కువ పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఓపెన్ మార్కెట్ వాల్యూలో 50 శాతం పైగా మార్కెట్ వాల్యూని పెంచకూడదని అధికారులు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం తెలుస్తుంది. అపార్ట్మెంట్ కొనుగోలుపై మార్కెట్ వాల్యూ కన్నా 20 శాతం నుంచి 30 శాతం పైగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇక ఓపెన్ ప్లాట్ల మార్కెట్ వాల్యూని 50 శాతం లోపు ఎంతయినా పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు సమాచారం తెలుస్తుంది. ఇక దీనికి సంబంధించి త్వరలో అధికారులు అధికారిక ప్రకటన చేయనున్నారు. ఆగస్టు 15 వ తేదీ తర్వాత పెరిగిన మార్కెట్ ధరలు అమలులోకి వస్తాయని అధికార వర్గాల నుంచి సమాచారం తెలుస్తుంది. కాబట్టి ఈ 15 రోజుల్లోపు స్థలాలు కొనుగోలు చెయ్యడం మంచిది. ఈ పీరియడ్ లో ఎవరైతే స్థలాలు కొంటారో వారికి కచ్చితంగా లాభాలు ఉంటాయి. అలాగే అంతకు ముందు కొన్నవారు ఆగస్టు 15 వ తేదీ తర్వాత అమ్మితే వారికి కచ్చితంగా భారీ లాభాలనేవి ఉంటాయి. అందుకే ఎవరైనా స్థలం కొనాలని భావిస్తే ఆగస్టు 15 లోపు కొనేస్తే మంచి లాభాలు సొంతం చేసుకోవచ్చు.

# మాధవీలత ఎక్కడా....

హైదరాబాద్: భారతీయ జనతా పార్టీలో ఓడినా, గెలిచినా నేతలు యాక్టివ్ గా ఉంటారు. ఎందుకంటే ఇక్కడ నేతలు గెలుపోటములు చూడరు. పార్టీ బలోపేతంపైనే దృష్టి పెడతారు. మిగిలిన రాజకీయ పార్టీల తరహాలో గెలిస్తే ఒకలా, ఓడితే మరోలా వ్యవహరించరు. అలా కనిపించరు కూడా. రాజకీయాల్లో కేవలం బీజేపీలో కనిపించే అరుదైన దృశ్యమే అది. అయితే పార్లమెంటు ఎన్నికలు జరిగిన తర్వాత హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కొంపల్లె మాధవీలత మాత్రం ఎన్నికల ఫలితాల తర్వాత గాయబ్ అయ్యారు. ఎన్నికల సమయంలో మిగిలిన బీజేపీ అభ్యర్థులను మించిన ప్రచారం ఆమెకు సోషల్ మీడియాలోనూ, ప్రధాన మీడియాలోనూ లభించింది. గత పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ ఎనిమిది స్థానాల్లో విజయం సాధించింది.

కానీ హైదరాబాద్ లో మాత్రం గెలవలేకపోయింది. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తిరిగి గెలవడంతో మాధవీలత మళ్లీ కనిపించడం మానేశారు. నిజానికి మాధవీలత అనూహ్యంగా రాజకీయాల్లోకి వచ్చారు. సోషల్ మీడియాలో హిందూ ధర్మంపై ఆమె చేసిన ప్రసంగాలు వైరల్ కావడంతో పాటు పాతబస్తీలో తమకు సరైన నేత దొరికిందని బీజేపీ భావించింది. రాష్ట్ర స్థాయి నేతలను పక్కన పెట్టి మరీ ఢిల్లీ స్థాయిలోనే మాధవీలత పేరు హైదరాబాద్ పార్లమెంటు స్థానానికి అభ్యర్థిగా ఎంపిక చేశారు. దీంతో రాష్ట్ర స్థాయి నేతలు కూడా ఆమెకు టిక్కెట్ రావడంతోనే ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు.మాధవీలత ప్రచారం కూడా విభిన్న శైలిలో కొనసాగింది. వివాదాన్ని కూడా అనేకమార్లు రేపింది. ప్రార్థనాలయాలపై విల్లు ఎక్కుపెట్టినట్లు పోజులివ్వడంతో పాటు ఆమె ప్రసంగాలు కూడా వివాదాలకు దారి తీశాయి. కట్టు, బొట్టు, ఆహార్యంతో ఆమె అందరినీ ఆకట్టుకునే ప్రయత్నం చేశారు. హైదరాబాద్ నగరంలో ప్రముఖ ఆసుపత్రికి యజమాని కావడంతో పాటు ఆమె చేసిన సేవా కార్యక్రమాలను కూడా బీజేపీ అగ్రనేతలను ఆకట్టుకునేలా చేశాయంటారు. చివరకు ప్రధాని మోదీ కూడా మాధవీలతను ట్విట్టర్ లో ప్రశంసించారంటే ఆమె అతి తక్కువ సమయంలో మోదీ దృష్టిలో పడటంతో పూర్తిగా సక్సెస్ అయ్యారనే చెప్పాలి. ఎన్నికల సందర్భంగా మాధవీలతపై కేసులు కూడా నమోదయ్యాయి. అయితే ఎన్నికలు పూర్తయ్యాయి. ఇప్పటి వరకూ మాధవీలత జాడలేదు. ఎక్కడా ఆమె వాయిస్ వినిపించడం లేదు. ఓటమి బాధ నుంచి తేరుకోలేదా? అంటే అది గెలిచేటంత సులువైన సీటు కాదని ఆమెకు తెలియంది కాదు. దొంగఓట్లతో తన ప్రత్యర్థి గెలిచారని ఫలితాలు వచ్చిన తర్వాత ఆమె ఆరోపించినప్పటికీ తర్వాత మాధవీలత పార్టీ కార్యక్రమాలకు పూర్తిగా దూరమయినట్లే కనిపిస్తుంది. ఒక్కసారి సీటు వచ్చి గెలుస్తామని ఎలా అనుకున్నారన్న ప్రశ్న బీజేపీ నేతల నుంచి వినిపిస్తుంది. పార్టీలో కష్టపడే వారికే గుర్తింపు ఉంటుందని, ఇలా వచ్చి అలా వెళ్లే వారు రాజకీయంగా తాత్కాలిక ప్రయోజనాలు మాత్రమే పొందుతారని, అందులో మాధవీలత ఒకరని పార్టీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

# రథసారథి కోసం కమలం కసరత్తు

హైదరాబాద్: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రథసారథిపై అధిష్టానం కసరత్తు తుది దశకు చేరింది. కొత్త, పాత వివాదంతో చాలా రోజులుగా తెలంగాణ కమలదళం నలిగిపోతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరిగే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో కమలదళపతి నియామకంపై బీజేపీ అధిష్టానం ఫోకస్ పెట్టింది. లోకల్ బాడీ ఎలక్షన్స్ లో పోటీ చేసి సగం మేర సీట్లు సాధిస్తేనే తెలంగాణలో అధికారం సాధ్యమని భావిస్తోంది. ఇటీవల జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో కార్యకర్తలను గెలిపించుకుంటామని బీజేపీ ఎంపీలు.. శపథం చేశారు. ఆలోచన ఘనంగానే ఉన్నా.. కార్యక్షేత్రంలో కమలనాథుల అడుగు ముందుకు పడలేదు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం చాలా మంది నేతలే పోటీ పడ్డారు. బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్ , ధర్మపురి అరవింద్ , డీకే అరుణ తోపాటు ఎమ్మెల్యే పాయల్ శంకర్ , మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, కల్వకుర్తి నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఆచారి అధిష్టానం ముందు తమ విన్నపాలు విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలోనే షార్ట్ లిస్ట్ తయారుచేసి అభిప్రాయసేకరణ కూడా పూర్తి చేసింది బీజేపీ హైకమాండ్ .కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. మరోవైపు బీజేఎల్పీ నేతగా మహేశ్వర్ రెడ్డి ఉన్నారు. తాజాగా లోక్ సభలో బీజేపీ విప్ గా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి ఛాన్స్ దక్కింది. బీజేపీ రాష్ట్ర పగ్గాలు రెడ్డిలకు కాకుండా ఇతర వర్గాలకే కేటాయించే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. బీసీ వర్గం నుంచి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ , నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మధ్ య తీవ్ర పోటీ నెలకొంది. మున్నూరు కాపు సామాజిక వర్గం నుంచి ఆల్రాడీ బండి సంజయ్ కేంద్ర మంత్రిగా ఉన్న నేపథ్యంలో.. ధర్మపురి అరవింద్ కు రాష్ట్ర పార్టీ బాధ్యతలు అప్పగించడంపై అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇక, ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి ఈటల రాజేందర్ వైపే పార్టీ అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. ఈ మేరకు పార్టీ హైకమాండ్ సంకేతాలు కూడా ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు చీఫ్ గెస్ట్ గా వచ్చిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ .. పార్టీలో కొత్త, పాత వివాదంపై క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. కండువా కప్పుకున్న రోజు నుంచే పార్టీ నేతగా పరిగణిస్తామన్నారు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ . అంతేకాదు.. ఇటీవల ఎంపీ ఈటల రాజేందర్ సమయం దొరికిన ప్రతీ సందర్భంలోనూ పార్టీ రాష్ట్ర కార్యాలయంలోనే ఉంటున్నారు. మరోవైపు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు బీజేపీ హైకమాండ్ అశీస్సులు పొందడానికి తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే సంఘ పరివార క్షేత్రాల నేతలంతా రామచందర్ రావుకు మద్దతుగా నిలిచినట్లు ప్రచారం జరుగుతోంది. కొత్త, పాత వివాదం తలెత్తిన నేపథ్ యంలో పార్టీలో సీనియర్ నాయకుడిగా, అన్ని వర్గాలను కలుపుకొని వెళ్లే నేతగా రామచందర్ రావుకు ఛాన్స్ ఇస్తే ఎలా ఉంటుందనే దానిపై చర్చ సాగుతోంది. మొత్తంగా బీజేపీ రాష్ట్ర పగ్గాలు ఎవరికి ఇస్తారో తెలియాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే..!

# కాంగ్రెస్, బీజేపీ మధ్య వర్గీకరణం

హైదరాబాద్: ఎట్టకేలకు మూడు దశాబ్దాల వర్గీకరణ నిరీక్షణకు సుప్రీంకోర్టు తీర్పుతో తెరపడింది. విద్య, ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్ల ఉప వర్గీకరణకు మద్దతుగా దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పును ఇచ్చింది. 2004 సంవత్సరంలో ఐదుగురు జడ్జీలతో కూడిన తీర్పును సుప్రీంకోర్టు కొట్టేసింది. వాస్తవానికి 2000 సంవత్సరం నుంచి నాలుగేళ్ల పాటు ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో వర్గీకరణ అమలు చేస్తూ వచ్చారు. అయితే మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ హక్కుల రిజర్వేషన్ సమితి (ఎంఆర్పీఎస్) వర్గీకరణతో దళితులకు జరుగుతున్న అన్యాయంపై గళమెత్తారు. ముఖ్యంగా మాదిగలకు అన్యాయం జరుగుతోందని ఆరోపణల నేపథ్యంలో గత ఏడాది మంద కృష్ణ మాదిగకు మోదీ మద్దతునిస్తూ ఎస్సీ వర్గీకరణపై హామీ నివ్వడంతో మోదీకి సపోర్టుగా నిలిచారు మంద కృష్ణ. తెలంగాణలో మాదికగ ఓటు బ్యాంకు ఎక్కువ. కేవలం ఎస్సీ నియోజకవర్గాలలోనే కాకుండా జనరల్ కేటగిరీలోనూ మాదిగల భాగస్వామ్యం ఎక్కువ. గత ఎన్నికలలో బీజేపీ తన ఓటు బ్యాంకును ఈ రకంగా పెంచుకోగలిగింది. అగ్రకులాల మాదిరిగానే దళిత కులాలలోనూ ఎక్కువ, తక్కువ బేధాలు ఉన్నాయి. ఎస్సీలలో 59 ఉపకులాలు ఉన్నాయి. మిగిలిన కులాలతో పోలిస్తే మాదిగ జనాభా సంఖ్యే ఎక్కువ. 2004లో అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజ్యాంగ సవరణ చేయాలని అసెంబ్లీలో తీర్మానించింది. అయితే కేంద్ర ప్రభుత్వం 2007లో ఓ కమిషన్ ఏర్పాటు చేసింది. అప్పుడు కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ దీనిని అంత సీరియస్ గా తీసుకోలేదు. దీనితో మొదటినుంచి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ వస్తున్న మాదిగలు కాంగ్రెస్ ను వ్యతిరేకించడం ఆరంభించారు. 2014లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కూడా కేవలం వంద రోజుల్లో ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరిస్తామని చెప్పి మాట తప్పారు. అప్పటినుంచి పదేళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాలు చేస్తూ తమ వినతులు వినమని ప్రభుత్వాధినేతలకు చెబుతూ వస్తునే ఉన్నారు. అయితే 2023 ఎన్నికలలో మోదీ ఎస్సీ వర్గీకరణపై కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. పైగా మాదిగ హక్కుల బిమాండ్లకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దీనితో మోదీకి మద్దతుగా ఎస్సీలు తమ ఓటును బీజేపీకి వెయ్యాల్సిందిగా మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. తెలుగు రాష్ట్రాలలో వచ్చే ఎన్నికలలో బీజేపీ పాగా వేద్దామని భావిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాలలో మాదిగ ఓటు శాతం ఎక్కువే. అందుకే ఎలాగైనా వారి ఓటు బ్యాంకుతో ఈసారి రెండు తెలుగు రాష్ట్రాలలో పాగా వేద్దామని భావిస్తోంది బీజేపీ. అయితే బీజేపీకి అసలైన పరీక్ష ముందుంది. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని సీఎం చేస్తామని ప్రకటించింది బీజేపీ. అయితే అధికారంలోకి వచ్చే సీట్లు రాబట్టలేకపోయింది. ఇప్పుడు బీజేపీ ముందు ఒకటే లక్ష్యం. తెలంగాణ స్థానిక ఎన్నికలలో ఎస్సీల మద్దతుతో ఎక్కువ శాతం సీట్లు గెలుచుకోవాలని చూస్తోంది. అయితే బీజేపీకి మొదటినుంచి అగ్రకులాలకు మద్దతు ఇస్తుందనే అపవాదు ఉంది. తెలంగాణకు పార్టీ అధ్యక్షుడిగా ఎవరని చేయాలనే అంశంపై తీవ్ర తర్జనభర్జనలు జరుగుతున్నాయి పార్టీలో. బీసీల తరపున ఈటలకి ఇస్తారా లేక డీకే అరుణకి అధ్యక్ష పదవిని కట్టబెడతారా అని ఊహాగానాలు చేస్తున్నాయి. ఇప్పుడు కోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీలను మచ్చిక చేసుకోవాలంటే ఎస్సీ వర్గానికి చెందిన నేతను పార్టీ అధ్యక్షుడిగా చేస్తే రాబోయే ఎన్నికలలో తమ పార్టీకి భారీ మద్దతు లభించినట్లవుతుందని కొందరు సీనియర్లు సూచిస్తున్నారు. కాంగ్రెస్ కూడా అధ్యక్షుడి ఎంపికపై డైలమాలో ఉంది. ఇప్పుడు ఈ రెండు పార్టీలు కనీసం ఇప్పుడైనా ఎస్సీ అభ్యర్థికి మద్దతుగా అధ్యక్ష పీఠం అప్పగిస్తాయా? అనేది వెయ్యి డాలర్ల ప్రశ్న.

# ఏడుపుల రాజకీయం...

## ఎవరికి లాభం...ఎవరికి నష్టం

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు, చర్చలు అర్థవంతంగా సాగుతూండటం.. తెలుగు రాష్ట్రాల ప్రజలకు కాస్త కొత్తగా అనిపించింది. గత పదేళ్లుగా చట్టసభలు ఏ మాత్రం సానుకూలంగా సాగలేదు. ఏపీతో పాటు తెలంగాణలోనూ అదే పరిస్థితి. ఈ కారణంగా అసెంబ్లీలో చర్చలు జరగుతున్న వైనం అందర్నీ ఆకర్షించింది. ఓ సారి తెల్లవారుజామున మూడున్నర వరకూ చర్చించేశారు. అయితే ఈ స్ఫూర్తి ఒక్క రోజునే అడుగంటిపోయింది. బుధవారం అసెంబ్లీలో జరగిన పరిణామాలతో సభలో రాజకీయ వివాదాలు చోటు చేసుకున్నాయి. దీంతో చర్చ పక్కదారి పట్టింది. హడావుడిగా ద్రవ్య వినిమయ బిల్లు ఆమోదించాల్సి వచ్చింది. అంతటితో ఆగలేదు.. సభ బయట మహిళా ఎమ్మెల్యేలు కంట తడి పెట్టడం.. వెంటనే రేవంత్ దిష్టిబొమ్మల దహనానికి కేటీఆర్ పిలుపునివ్వడంతో ఈ రాజకీయం రోడ్డెక్కుతోంది. తెలంగాణ అసెంబ్లీలో జరిగిన చర్చలు తనను ఇద్దరు అక్కలు మోసం చేశారని వారిని నమ్మితే జూబ్లీ బస్టాండేనని సీఎం రేవంత్ యథాలాపంగా అన్న మాటలతో బీఆర్ఎస్ వ్యూహం మార్చింది. రేవంత్ ఆ మాటలు తమను ఉద్దేశించే అన్నారంటూ సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని తెర ముందుకు తెచ్చారు. అసలు రేవంత్ ఎవరి పేర్లు చెప్పకపోయినా.. వారంతటకే వారే తెరపైకి రావడంతో రాజకీయం మారిపోయింది. సబితా ఇంద్రారెడ్డి మైక్ తీసుకుని కాంగ్రెస్ లోకి తానే రేవంత్ ను పిలిచానని చెప్పారు. కౌంటర్ గా రేవంత్.. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు తనను మల్కాజిగిరి నుంచి పోటీ చేయమని చెప్పి ఆమె బీఆర్ఎస్ లో చేరి.. తనను ఓడించేందుకు కుట్రలు చేశారని మండిపడ్డారు. ఆమె వ్యక్తిగత సంభాషణల గురించి చెప్పింది కాబట్టే తాను ఇలా చెప్పానన్నారు. తర్వాత భట్టి విక్రమార్క కూడా మోసానికి మరోపేరు సబితా ఇంద్రారెడ్డి అని .. తన సీఎల్పీ పదవి పోవడానికి సబిత ఎలా కారణమైందో చెప్పారు. భట్టి వ్యాఖ్యలను అంత సీరియస్‌గా తీసుకోని బీఆర్ఎస్ రేవంత్ మహిళా ఎమ్మెల్యేలను కించ పరిచారని.. ఆందోళన ప్రారంభించింది. ఈ వివాదం జరుగుతున్న సమయంలో రేవంత్ గవర్నర్‌కు ఆహ్వానం పలికేందుకు బేగంపేట ఎయిర్ పోర్టుకు వెళ్లారు. ఈ సందర్భంలో రేవంత్ క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోడియంను చుట్టుముట్టారు. రేవంత్ అసెంబ్లీకి తిరిగి వచ్చిన తర్వాత సభ ప్రారంభమైన తర్వాత కూడా బీఆర్ఎస్ పట్టు వీడలేదు. దాంతో ద్రవ్య వినిమయ బిల్లును ఆమోదించినట్లుగా ప్రకటించి సభను వాయిదా వేశారు స్పీకర్. ఆ తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ బయట మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా .. సబితా ఇంద్రారెడ్డి కన్నీరు పెట్టుకున్నారు. రేవంత్ మహిళల్ని అవమానిస్తున్నారని.. తమను ఎందురు టార్గెట్ చేస్తున్నారని ప్రశ్నించారు. కాసేపటికే రేవంత్ దిష్టిబొమ్మల దహనానికి పిలుపునిచ్చారు. తానేదో వ్యాఖ్యలు చేశానని బీఆర్ఎస్ హడావుడి చేయడంపై రేవంత్ అసంతృప్తిలో ఉన్నారు. మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్ చాట్‌లో ఆయన తాను అన్‌పార్లమెంటరీ మాట ఒక్కటైనా మాట్లాడి ఉంటే చూపించాలని అన్నారు. వారిని తాను అక్కలనే సంబోధించానని అందులో తప్పేముందన్నారు. వ్యక్తిగత సంభాషణలను సబితా ఇంద్రారెడ్డి బయట పెట్టారు కాబట్టి తాను కొనసా?గంపుగా ఏం జరిగిందో చెప్పానన్నారు. సునీతా లక్ష్మారెడ్డి కోసం ప్రచారం చేసి కేసుల్లో ఇరుక్కున్నానని ఆమె మాత్రం పార్టీ మారానని అదే చెప్పానని రేవంత్ అంటున్నారు. అయితే రేవంత్ ఏమన్నారన్న సంగతి కన్నా.. ఏదో అన్నారన్న అభిప్రాయాన్ని కల్పించి... దిష్టిబొమ్మల దహనానికి పిలుపునివ్వడం ద్వారా అడ్వాంటేజ్ సాధించేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. రాజకీయాల్లో భావోద్వేగ పూరిత అంశాలు వర్కవుట్ అయితే మంచి ఫలితాలు వస్తాయి. మహిళల్ని రేవంత్ అవమానించారని బీఆర్ఎస్ వాదనను గట్టిగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయడానికి సిద్ధమయింది. దానికి కాంగ్రెస్ పార్టీ తన పార్టీ మహిళా నేతలతో కౌంటర్ ఇచ్చేందుకు సిద్ధమయింది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సీతక్కతో పాటు గత గవర్నర్ తమిళిసైపై చేసిన వ్యాఖ్యలను హైలెట్ చేస్తోంది. రేవంత్ రాజకీయంగా ప్రశ్నించారు తప్ప ఒక్క మాట కూడా నోరు జారలేదని అసలు బీఆర్ఎస్ నేతలే ఆ పని చేస్తున్నారని అంటున్నారు. పోటాపోటీగా చేసే మహిళలకు అవమానం ప్రచారంలో ఎ పార్టీ ఎక్కువ స్కోర్ చేస్తుందో కానీ.. తెలంగాణ అసెంబ్లీలో చర్చ మాత్రం.. పక్క దోవ పట్టేసింది.

# అర్థం కానీ గులాబీ బాస్ వ్యూహం

మెదక్: తెలంగాణ రాజకీయ సీనియర్ నాయకుల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఒకరు. టీడీపీ నుంచి రాజకీయ జీవితంలోకి అడుగుపెట్టారాయన. రాజకీయాలు చేయడంలో కేసీఆర్‌కు తిరుగులేదని నేతలు అప్పుడప్పుడు చెబుతున్నారు. చదరంగంలో ఎత్తులు పసిగట్టవచ్చుని, కానీ కేసీఆర్ ఎత్తులను అస్సలు ఊహించలేమని కొందరు నేతలు ఓపెన్‌గా చెప్పిన సందర్భాలు లేకపోలేదు. ప్రస్తుతం తెలంగాణ రాజకీయాలను గమనిస్తే.. కేసీఆర్ గడిచిన పదేళ్లలో ఎలాంటి రాజకీయాలు చేశారో ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది. బుధవారం తెలంగాణ అసెంబ్లీలో అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. వివిధ అంశాలపై మాట్లాడిన నేతలు సడన్‌గా టాపిక్ డైవర్ట్ అయ్యింది. కేసీఆర్ ఎలాంటి కుటిల రాజకీయాలు చేశారో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కళ్లకు కట్టినట్టు చూపించారు. రాజకీయ ఎత్తుగడలో ఎమ్మెల్యేలు పావులుగా మిగిలిపోయారు. తెలంగాణ వచ్చిన తర్వాత తొలుత టీడీపీని ఖాళీ చేయించాలని భావించారు కేసీఆర్. ఆయన వేసిన స్కెచ్ వర్కవుట్ అయ్యింది. తెలంగాణ కాంగ్రెస్ నేతలపై అలాంటి అస్త్రాన్ని ప్రయోగించారాయన. ఒకప్పుడు టీడీపీలో ఉన్న రేవంత్‌రెడ్డిని సబితఇంద్రారెడ్డి ద్వారా కాంగ్రెస్‌లోకి రప్పించారు కేసీఆర్. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగానే మల్కాజ్‌గిరి ఎంపీ టికెట్ ఓకే అయ్యింది. వెంటనే సబితాను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించి ఆమెకి మంత్రిపదవి కట్టబెట్టారు గులాబీ బాస్. ఇది కేవలం బుధవారం అసెంబ్లీలో వెల్లడైన విషయాలు. కాంగ్రెస్‌లోకి వచ్చిన తర్వాత రేవంత్‌రెడ్డి కష్టాలు దేవుడికే తెలియాలి. మల్కాజ్‌గిరి ఎంపీగా గెలిచిన రేవంత్‌రెడ్డి, పీసీపీ పదవి ఇవ్వకుండా గులాబీ పెద్దలు చేసిన ప్రయత్నాలు అన్నీఇన్నీకావు. ఢిల్లీ స్థాయిలో రాజకీయ గేమ్ మొదలుపెట్టేశారు. తెలంగాణ రాజకీయాలను గమనించిన కాంగ్రెస్ పెద్దలు రేవంత్‌రెడ్డి వైపు మొగ్గుచూపడం, ఆయనకు పీసీసీ పదవి అప్పగించడం చకచకా జరిగిపోయింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నేతల మధ్య లుకలుకలు మొదలయ్యేలా స్కెచ్ వేసింది బీఆర్ఎస్. తాము ముఖ్యమంత్రి రేసులో ఉన్నామంటే.. తాము ఉన్నామని సీనియర్లు తెరపైకి వచ్చేలా చేసింది. చివరకు అధిష్టానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పగ్గాలు అందుకున్నారు. చివరకు కేసీఆర్ రాజకీయ ఎత్తుల్లో ఎమ్మెల్యేలు పావులుగా మారిపోయారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అంటే ఏమిటి...?

## ఎల్ఓసి అంటే ఏమిటి..?

సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను ఇక నుండి ఆన్‌లైన్‌లో మాత్రమే స్వీకరించనున్న ప్రభుత్వంసీఎం రిలీఫ్ ఫండ్ వేరు, ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) వేరు. ఇప్పుడు వాటి గురించి అవగాహన కోసం తెలుసుకుందాం... సీఎం రిలీఫ్ ఫండ్ :-సీఎం రిలీఫ్ ఫండ్ అంటే ఏదైనా వైద్య చికిత్స, ఆపరేషన్ మొదలగునవి (హాస్పిటల్లో కనీసం ఒక్క రోజైనా అడ్మిట్ అయి ఉండాలి) చేయించుకున్నప్పుడు, హాస్పిటల్ వారిచ్చే డిశ్చార్జి సమ్మరి ఆధారంగా ముఖ్యమంత్రి కార్యాలయానికి దరఖాస్తు చేసుకుంటే, చికిత్సకు ఆయిన మొత్తం లో 40 శాతం వరకు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ఎన్ని లక్షల బిల్లు అయినప్పటికీ గరిష్టంగా రూ.60 వేలు మాత్రమే మంజూరు చేస్తున్నారు. ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) :ఎల్ఓసి అనేది ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకయ్యే ఖర్చు చెల్లిస్తామని ప్రభుత్వం ఇచ్చే హామీ పత్రం. ఎల్ఓసి అనేది ఎవరికైనా వైద్య చికిత్స, ఆపరేషన్ మొదలగునవి అవసరమున్నప్పుడు, బాధితుల దగ్గర ఒక్క రూపాయి కూడా లేనప్పుడు రాజకీయ నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీల సిఫారసు తో ఇచ్చేదే ఎల్ఓసి. ఎల్వోసీ ద్వారా నగదు లేకుండానే ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందుతుంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎం రిలీఫ్ ఫండ్ ) దరఖాస్తులను ఇక నుంచి ఆన్‌లైన్‌లో మాత్రమే తెలంగాణ ప్రభుత్వం స్వీకరించనున్నది. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో రూపొందించిన వెబ్‌సైట్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత నెలలో సచివాలయంలో ప్రారంభించారు. సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. గతంలో ఈ నిధులు పక్కదారి పట్టిన నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇకముందు సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను ఈ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. జూలై 1 నుంచి ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖను జత చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అప్లికేషన్ లో సంబంధింత దరఖాస్తుదారుడి బ్యాంక్ అకౌంట్ నెంబర్ తప్పనిసరిగా ఇవ్వాలి. అప్‌లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్‌ను సంబంధిత ఆస్పత్రులకు పంపించి నిర్ధారించుకుంటారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే సీఎంఆర్ఎఫ్ దరఖాస్తును ఆమోదించిన తర్వాత పక్కదారి పట్టే అవకాశం లేకుండా చెక్ పైన తప్పని సరిగా దరఖాస్తుదారుడి అకౌంట్ నెంబర్‌ను ముద్రిస్తారు..

# గ్రామస్థాయిలో ఇన్నోవేషన్ ఆవిష్కరణను ప్రోత్సహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి

జగిత్యాల: ఇంటింటా ఇన్నోవేటర్ వేదికగా నూతన ఆలోచనలకు ఆహ్వానం పలుకుతూ, గ్రామస్థాయిలో ఇన్నోవేషన్ ఆవిష్కరణ ను ప్రోత్సహించాలని జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో ఇన్నోవేషన్ కార్యక్రమంపై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా సమస్యలకు పరిష్కారం,(ఇన్నోవేషన్) కొత్త పరికరాలు, యంత్రాలు, కొత్త నమూనా విధానాలు తయారుచేసి వాటి ఆవిష్కర్తలు తమ పేరు, ఆవిష్కరణ పేరు, ఫోన్ నెంబరు ఆవిష్కరణ వివరాలను 100 పదాలతో రాసి, ఆవిష్కరణ ఫోటోలు నాలుగు, ఆవిష్కరణ వీడియో రెండు నిమిషాలు 9100678543 వాట్సాప్ నంబర్ కు పంపాలని తెలిపారు. ఆగస్టు 9, 2024 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆవిష్కరణలకు వయసు విద్యతో సంబంధం లేదని, ఉత్తమ ఆవిష్కరణలకు 15వ తేదీన జిల్లా కేంద్రంలో ఎగ్జిబిట్ల ప్రదర్శన, ఎంపికైన ఆవిష్కరణలకు బహుమతులు ఉత్పత్తి మార్కెటింగ్ కు ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. ఈ ఆవిష్కరణలు మన పరికరాలు ఇల్లు, విద్యాలయాలు, వ్యవసాయం, వంటి ఇతర సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ఉండాలని ఇప్పటికే ఉన్న వస్తువుల్లో కొన్ని మార్పులు చేసి కొత్త ఆవిష్కరణలు కూడా రూపొందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో ఆర్డినేటర్ జలేందర్, జిల్లా అదనపు కలెక్టర్ గౌతనీ రెడ్డీ ,డిప్యూటీ సీఈఓ రఘువరన్,డీఆర్డీవో సంపత్ రావు, జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి,ఎంపీవోలు,మండల పంచాయతీ అధికారులు కార్యదర్శులు పాల్గొన్నారు.

# వరంగల్ లో దారుణం.. తల్లికి చీమలు పట్టినా పట్టించుకోని కొడుకులు

వరంగల్ లో దారుణ ఘటన చోటు చేసుకుంది. తల్లికి చీమలు పట్టినా పట్టించుకోవడం కొడుకులు. వరంగల్ జిల్లా నెక్కొండ లో వెలుగు చూసింది ఈ దారుణం. చిన్నతనంలో పిల్లలను తల్లిదండ్రులు అల్లరు ముద్దుగా పెంచి పోషిస్తారు. వారు పెద్దయ్యే సరికి తల్లిదండ్రులు వృద్ధాప్య దశకు చేరుకుంటారు. ఆ వయస్సులో తల్లిదండ్రులకు తోడుగా ఉండాల్సిన పిల్లలు, శత్రువులుగా మారుతున్నారు. నవ మాసాలు మోసి, కనిపెంచిన తల్లిని వృద్ధాప్యంలో కంటికి రెప్పలా చూడాల్సిన కుమారులు ఇలా వదిలేశారు. వరంగల్ జిల్లా నెక్కొండలో వెలుగులోకి వచ్చింది ఈ ఘటన. చూసిన వారికి అయ్యో పాపం అనిపించక మానదు. కొమరమ్మ(73) ఇటీవల కింద పడి గాయల పాలయ్యింది. ఇద్దరు కుమారులు ఆసుపత్రి లో చేర్చి చికిత్స పూర్తి కాకముందే ఆ తల్లిని ఇంట్లో వొదిలేసి వెళ్ళిపోయారు. నిస్సహాయత స్థితిలో పడి ఉన్న కొమరమ్మ గాయాన్ని చీమలు, దోమలు పీక్కు తింటున్నాయి.



ఇది చూసిన గ్రామస్థులు.. మీరేం మనుషులు రా బాబు.. అంటూ మీడియాకి సమాచారం ఇచ్చారు.

# గనుల శాఖ పూర్వ డైరెక్టర్ వెంకటరెడ్డిపై వేటు

హైదరాబాద్: గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డిని ఏపీ సర్కార్ సస్పెండ్ చేసింది. వెంకటరెడ్డిపై ఏసీబీ విచారణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అభియోగాల నివేదికను ఏసీబీకి ప్రభుత్వం పంపించింది. గనులు, ఇసుక తవ్వకాల్లో అక్రమాలకు పాల్పడ్డారని వెంకటరెడ్డిపై ఆరోపణలు వచ్చాయి. సుప్రీం కోర్టు, ఎన్జీటీ ఆదేశాలను పట్టించుకోకుండా ఇసుక తవ్వకాలకు అనుమతి ఇచ్చారని ఆయనపై ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి ప్రైవేటు వ్యక్తులకు లబ్ధి చేకూరేలా మాజీ డైరెక్టర్ వ్యవహరించారని ప్రభుత్వం అభిప్రాయపడింది. సస్పెన్షన్ తర్వాత హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లొద్దంటూ వెంకటరెడ్డికి సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. వెంకటరెడ్డి సస్పెన్షన్‌కు ఒక్క రోజు ముందే?. గనుల శాఖపై అధికారులతో సీఎం చంద్రబాబు రివ్యూ చేశారు. గత వైసీపీ సర్కార్‌లో గనులను అడ్డగోలుగా దోచుకున్నారన్న సీఎం, దీనిపై ఎలాంటి విచారణ అవసరమో ప్రతిపాదిస్తే..దానిని పరిశీలించి తగిన ఆదేశాలు ఇస్తామన్నారు. గత ఐదేళ్లలో మైనింగ్ అక్రమాలు జరిగాయన్న ముఖ్యమంత్రి?. వాటిపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. గతంలో వైసీపీ నేతల బెదిరింపులతో లీజులు వదులుకున్నవారు ఉంటే, వాళ్లను గుర్తించాలన్నారు చంద్రబాబు. అమరావతి సచివాలయంలో బుధవారం నాడు మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి గనుల శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఇసుక తవ్వకాల్లో భారీ దోపిడీ, సీనరేజ్ వసూళ్లలో ఉల్లంఘనలు, ఉమ్మడి నెల్లూరు జిల్లాలో సిలికా శాండ్, క్వార్జ్‌లను అక్రమంగా తవ్వి తరలించిన వ్యవహారాలపై దృష్టి సారించాలని అధికారులకు సీఎం సూచించారు. తెర వెనుక ఎవరి పాత్ర ఉందో వెలికి తీయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఖనిజాల అక్రమ తవ్వకాలకు సంబంధించి ఎలాంటి విచారణ అయినా జరిపిస్తామని సీఎం స్పష్టం చేశారు. ఇక వైసీపీ సర్కార్ హయాంలో మైనింగ్ శాఖ ఆదాయం భారీగా పడిపోయిందని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారని సమాచారం. ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థను బలోపేతం చేయడం తన లక్ష్యమని, ఇందుకోసం గతంలో ఎంతో కృషి చేశామన్నారు చంద్రబాబు. ఏపీఎండీసీకి పూర్వవైభవం తెచ్చేలా అధికారులు పనిచేయాలని ఆదేశించారు. గనుల శాఖపై సీఎం రివ్యూ చేసిన మర్నాడే? అవినీతి ఘనుడని ఆరోపణలు వచ్చిన వెంకటరెడ్డి వికెట్ పడింది. ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది. ఇక ముందు ముందు ఎలాంటి చర్యలు ఉంటాయో అన్న ఉత్కంఠ నెలకొంది

# కర్ణాటక కాంగ్రెస్ లో పోరు...

బెంగళూరు: ముడా స్కాం, వాల్మీకీ కార్పొరేషన్ కుంభకోణంతో కర్నాటక కాంగ్రెస్‌లో చిక్కుల్లో పడింది. సీఎం సిద్ధరామయ్య , డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను ఢిల్లీకి పిలిపించిన హైకమాండ్ పరిస్థితిపై ఆరా తీసినట్టు తెలుస్తోంది. ముడా స్కాంపై సీఎం సిద్ధరామయ్యకు గవర్నర్ నోటీసులు ఇవ్వడంపై కర్నాటక కేబినెట్ చర్చించింది. అయితే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమే భూకేటాయింపులు జరిగాయని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు.కర్నాటక కాంగ్రెస్‌లో మళ్లీ కల్లోలం మొదలయ్యింది. కర్నాటక స్కామ్‌లకు కేంద్రబిందువుగా మారిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీఎం సిద్ధరామయ్య కుటుంబంపై ముడా భూకుంభకోణం ఆరోపణలు రావడంతో పాటు , వాల్మీకి కార్పొరేషన్‌లో వందల కోట్ల స్కాంపై కాంగ్రెస్ హైకమాండ్ సీరియస్ అయ్యింది. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కాంగ్రెస్ హైకమాండ్ హుటాహుటిన ఢిల్లీకి పిలిపించింది. రెండు రోజుల పాటు ఢిల్లీలోనే మకాం వేశారు ఇద్దరు నేతలు. కర్నాటకలో సీఎంను మారుస్తారని జోరుగా ప్రచారం జరుగుతున్న వేళ సీఎం, డిప్యూటీ సీఎంల హస్తిన పర్యటన హాట్‌టాపిక్‌గా మారింది.సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌తో భేటీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోపాటు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్, సూర్జేవాలా పాల్గొన్నారు. ప్రతిపక్ష నేతలు ఉద్దేశపూర్వకంగా తమ సర్కారుపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని భేటీ సమయంలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్ అధిష్ఠాన పెద్దలకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేసినట్టు తెలుస్తోంది. ప్రభుత్వ ఏర్పడ్డ ఏడాదికే ఇలాంటి అవినీతి ఆరోపణలు రావడంపై అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది.ముడా భూముల వివాదంపై సీఎం సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్ చంద్ గెహ్లోట్ షాకాజ్ నోటీసు జారీ చేయడం సంచలనం రేపింది. ముడా భూములకు సంబంధించి సమాచారాన్ని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గవర్నర్ కార్యాలయం ఆదేశించింది. ముడా స్కాంపై కాంగ్రెస్ కేబినెట్ సమావేశంలో కీలక చర్చ జరిగింది. అయితే కేబినెట్ సమావేశానికి సీఎం సిద్ధరామయ్య దూరంగా ఉన్నారు. తన పైనే ఆరోపణలు రావడంతో , ముడా స్కాంపై జరిగే కేబినెట్ సమావేశానికి తాను అధ్యక్షత వహించడం బాగుండదన్న అభిప్రాయాన్ని సిద్ధరామయ్య వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ అధ్యక్షతన ఈసారి కేబినెట్ సమావేశం జరిగింది.సీఎం సిద్ధరామయ్యకు గవర్నర్ నోటీసులు పంపించడంపై కర్నాటక కేబినెట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారమే ముడా భూకేటాయింపులు చేసిందన్నారు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ముడా చట్టం తీసుకొచ్చిందన్నారు. చట్టం వచ్చిన తరువాతే భూ కేటాయింపులు జరిగాయి. చట్టప్రకారమే ముడా ఆ భూమిని కేటాయించింది. సీఎం సతీమణి ఆ భూమిని కేటాయించాలని కోరలేదని డీకే క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.కర్నాటక కాంగ్రెస్‌లో తాజా పరిణామాలను పరిశీలించడానికి ఇద్దరు హైకమాండ్ దూతలు బెంగళూర్‌కు వస్తున్నారు. కేసీ వేణుగోపాల్ తోపాటు రణదీప్ సూర్జేవాలా శనివారం బెంగళూరు విచ్చేస్తున్నారు. మరోవైపు, ముడా కేసును సీబీఐకి బదిలీ చేయాలని, స్కామ్‌లో భాగమైన సిద్ధరామయ్య సీఎం పదవికి రాజీనామా చేయాలంటూ జూలై నెల 25న బీజేపీ నేతలు గవర్నర్‌కు ఓ మెమోరాండమ్‌ను సమర్పించారు. ఈ క్రమంలోనే గవర్నర్.. ముఖ్యమంత్రి స్పందన కోరినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. కాగా, గవర్నర్ పదవిని బీజేపీరాజకీయంగా వాడుకొంటున్నదని కాంగ్రెస్ నేతలు విమర్శించారు.

# అక్కల వెనుక అసలు కథ...

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు కాక పుట్టిస్తున్నాయి. బీఆర్ఎస్ మహిళా నేతలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిని ఉద్దేశిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో తీవ్ర విమర్శలు చేయగా, రెండు రోజులుగా సభ లోపలా, బయటా అదే అంశం రచ్చకు దారితీసింది. వారం రోజులుగా ప్రశాంతంగా సాగుతున్న సభలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలతో ఒక్కసారి కలకలం రేగినా? ఈ కలవరానికి కారణం వేరే ఉందనే టాక్ ఆసక్తి రేపుతోంది. ఎన్నడూ లేనట్లు ఇద్దరు మహిళా నేతలను సీఎం రేవంత్‌రెడ్డి టార్గెట్ చేయడం? వెంటనే ఆ ఇద్దరిలో ఒకరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నన్నెందుకు టార్గెట్ చేస్తున్నారంటూ ఆవేదన చెందడం అసెంబ్లీ ఎపిసోడ్. అయితే అదే అసెంబ్లీలో మంత్రి సీతక్క చేసిన వ్యాఖ్యలు? సీఎం కామెంట్లపై రకరకాల చర్చకు దారితీశాయి.ఢిల్లీ వస్తామని రాలేదనే కోపమే సీఎం వ్యాఖ్యలకు కారణమన్నట్లు సీతక్క ఇచ్చిన వివరణతో రాజకీయ వర్గాల్లో అనేక సందేహాలు మొదలయ్యాయి. అంతేకాకుండా ఇద్దరు మహిళా ఎమ్మెల్యేలు? సీఎం రేవంత్‌రెడ్డికి హ్యాండిచ్చినట్లు సీతక్క చెప్పడంతో?. అసలు విషయం ఏంటై ఉంటుందని అంతా ఆరా తీస్తున్నారు. దీంతో ఓ తాజా సమాచారం పొలిటికల్ సర్కిల్స్‌లో విస్తృత చర్చకు దారితీస్తోంది. గతంలో కాంగ్రెస్‌లో పనిచేసిన సబితా ఇంద్రారెడ్డి? సునీతా లక్ష్మారెడ్డితో సీఎం రేవంత్‌రెడ్డికి మంచి సంబంధాలే ఉండేవని చెబుతున్నారుఅసెంబ్లీలో జరిగిన గొడవను బట్టి?. తనను కాంగ్రెస్‌లోకి పిలిచి? ఆ ఇద్దరూ బీఆర్ఎస్‌లో చేరినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కానీ, వివాదానికి అసలు కారణం అది కాదని సమాచారం. సబితకు రేవంత్ రెడ్డికి మధ్య రెండు మూడు విషయాల్లో భేదాభిప్రాయాలు ఉన్నాయని? కానీ, ఇటీవల చోటు చేసుకున్న ఓ సంఘటనలే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహానికి కారణమని అంటున్నారు. ఇక సునీతా లక్ష్మారెడ్డి సైతం సబితతోపాటే సీఎం రేవంత్ రెడ్డికి హ్యాండిచ్చారంటున్నారు.2018 ఎన్నికలకు ముందు సబితా ఇంద్రారెడ్డి ఆహ్వానం మేరకే రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లోకి వచ్చారనే విషయంతో అంతా ఏకీభవిస్తున్నా.. అలా పార్టీలోకి వచ్చిన తర్వాత చోటు చేసుకున్న ఓ సంఘటన వల్లే సబిత కాంగ్రెస్‌ను వీడాల్సి వచ్చిందంటున్నారు. అప్పట్లో సీఎం రేవంత్‌రెడ్డి కొడంగల్ నుంచి పోటీ చేయగా, సబిత మహేశ్వరం నుంచి పోటీ చేశారు. ఈ ఇద్దరిలో సబిత మాత్రమే గెలిచారు. ఇక ఆ తర్వాత జరిగిన 2019 పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మల్కాజిగిరి నుంచి లోక్‌సభకు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో సబిత కుమారుడు కార్తీక్‌రెడ్డి చేవెళ్ల ఎంపీగా పోటీ చేయాలని భావిస్తే? అప్పటి బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డిని కాంగ్రెస్‌లోకి తెచ్చి.. కార్తీక్‌రెడ్డికి రావాల్సిన సీటును రేవంత్ అడ్డుకున్నారని సబిత ఆరోపిస్తున్నారు. ఆ కారణంతోనే సబిత బీఆర్ఎస్‌లో చేరారని చెబుతున్నారు. ఐతే సీఎం రేవంత్‌రెడ్డి తాజా కోపానికి ఐదేళ్ల క్రితం నాటి ఈ ఘటన కారణం కాదని? అది ఓ సాకుగా మాత్రమే చెబుతున్నారని అంటున్నారు.రాజకీయాల్లో ఇద్దరూ వేర్వేరు పార్టీల్లో ఉన్నప్పటికీ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి మధ్య అక్కా తమ్ముళ్ల బంధం ధృడంగానే ఉండేదట. సబిత కుమారుడు కార్తీక్‌రెడ్డి కూడా సీఎం రేవంత్‌కు మంచి స్నేహితుడని చెబుతున్నారు. ఇద్దరి మధ్య ఇంతటి అనుబంధం వల్లే అసెంబ్లీ ఎన్నికల తర్వాత సబితను తిరిగి కాంగ్రెస్‌లోకి రమ్మని సీఎం ఆహ్వానించినట్లు ప్రచారం జరుగుతోంది. సబితతోపాటే నర్సాపురం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకునేందుకు పావులు కదిపినట్లు చెబుతున్నారు. సీఎం ప్రతిపాదనకు తొలుత ఈ ఇద్దరూ ఒకే అన్నా? చివరి క్షణంలో మనసు మార్చుకున్నట్లు చెబుతున్నారు. ఈ ఇద్దరూ కాంగ్రెస్‌లోకి వస్తారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్‌ను సైతం సీఎం తీసుకున్నారట? కానీ ఆఖరి నిమిషంలో హ్యాండ్ ఇవ్వడంతో రాహుల్ వద్ద తన ఇజ్జత్ పోయినట్లు సీఎం భావిస్తున్నారని చెబుతున్నారు. ఆ కారణంగానే ఆ ఇద్దరినీ నమ్మొద్దనే భావన వ్యక్తం చేశారంటున్నారు.సీఎం వ్యాఖ్యల వెనుక ఇంత స్టోరీ ఉందని తెలియక.. ఎవరికి తోచింది వారు చర్చించుకుంటున్నారు. అటు సీఎం రేవంత్, ఇటు మంత్రి సీతక్క కామెంట్లను బేస్ చేసుకుని బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తుండటంతో.. అసలు విషయమేంటో హస్తం పార్టీ నేతలు ఆఫ్ ద రికార్డులో చెబుతున్నారు. ఇలా అక్కా, తమ్ముడి మధ్య లొల్లికి రీజన్ ఏంటో తెలిసి ఓహో అదా సంగతి అని చర్చించుకుంటున్నారు.

# యువత మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**-గ్రామాలలో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం**

**-మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లపల్లి రాజు**

మంథని: యువత గంజాయి,మత్తు పదార్థాల వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లపల్లి రాజు సూచించారు. రామగిరి మండలంలోని బేగంపేట గ్రామంలో రామగిరి ఎస్సై సందీప్ కుమార్, ముత్తారం ఎస్సై మధుసూదన్ ఆధ్వర్యంలో మంథని సర్కిల్లోని పోలీస్ సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని సీఐ రాజు ముఖ్యఅతిథిగా హాజరై గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. గ్రామంలోని ప్రజల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా సరైన పత్రాలు లేనటువంటి ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటిపైన చాలాన్లు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో గంజాయి ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా సేవించిన విక్రయించిన వారి వివరాలను పోలీసు వారికి చేరవేయాలని సూచించారు. వాటి వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించి చెప్పారు.మైనర్ పిల్లలకు వాహనాలు ఇచ్చిన వారిపైన కూడా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. మీకు తెలియని ఏదైనా ఫోన్ నెంబర్ నుండి కాల్స్ కానీ మెసేజ్ కానీ వచ్చి మిమ్మల్ని ఏవైనా ప్రలోభాలకు గురి చేసిన వెంటనే మీరు 1930 నెంబర్ కు కాల్ చేసి పోలీసు వారి సహాయం పొందాలన్నారు.సోషల్ మీడియాను వేదికగా చేసుకొని ఎవరైనా అనుచిత పోస్టులు పెట్టిన అట్టి వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలో ఎవరైనా అసాంఘిక చర్యలకు పాల్పడిన అట్టి వారి పైన చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. మహిళల పట్ల చిన్న పిల్లల పట్ల మర్యాదగా నడుచుకోవాలన్నారు.మీకు ఎటువంటి సమాచారం తెలిసిన తక్షణమే 100 నెంబర్ కు కాల్ చేసి పోలీస్ వారి సహాయం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు మంథని సర్కిల్ పరిధిలోని పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కడియం శ్రీహరిలో ఊహించని మార్పు

వరంగల్: మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలో ఊహించని విధంగా మార్పు వచ్చింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో కొనసాగుతున్న కడియం శ్రీహరి కనుసైగలు, ఫోన్లతోనే అధికారులతో పనులను చేయించేవారు. కానీ కొద్ది రోజులుగా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలు తిరుగుతూ, క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు.కడియం శ్రీహరి రాజకీయ జీవితంలో ఆధిపత్యాన్ని కొనసాగించారు తప్ప. ఏ రోజు అధికారుల వద్దకు వెళ్లలేదు. ప్రజా సమస్యలు పరిష్కారం, పనుల కోసం అధికారులకు ఫోన్ చేయడం, లేదంటే ఇంటికి రప్పించుకునేవారు. జిల్లాల్లో కేంద్రంలోనే ఉండి తన మార్క్ చాటుకొనేవారు. ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలు ఉంటే తప్ప నియోజకవర్గానికి పెద్దగా వెళ్లేవారు కాదు. కొద్ది రోజులుగా కడియం శ్రీహరి నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలోకి వెళ్తున్నారు. నియోజకవర్గం లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేయడంతో పాటు ప్రజల్లో ఉంటున్నారు.అయితే ఈ మార్పు రావడానికి కారణం ఏంటి అనే అనుమానాలు లేకపోలేదు. ఆధిపత్యంతో కడియం శ్రీహరి కనుసైగలతో అధికారులతో పనులు చేయించడంతోపాటు పార్టీలోని నేతలను చక్కదిద్దేవారు. ఒక రకంగా చెప్పాలంటే సొంత నియోజకవర్గాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లాను కడియం తన తన సంఘంలో ఉంచుకునేవారు. శ్రీహరి లో ఒక్కసారిగా మార్పు రావడంపై నియోజకవర్గం ప్రజల్లో తోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో చర్చ నడుస్తుంది. కడియం శ్రీహరి బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం తన కూతురుకు ఎంపీ టికెట్ ఇప్పించుకొని ఎంపీలు చేశారు. అయితే కడియం శ్రీహరి పార్టీ మారడంపై స్వంత నియోజకవర్గ పజల్లో, ఉమ్మడి వరంగల్ జిల్లా తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. అయితే తాను నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీ మారానని అనేక ప్రకటనలు చేస్తూ ప్రజలను ఒప్పించే ప్రయత్నం చేశారు. కానీ ఆ వ్యతిరేకత నియోజకవర్గంలో నివురుగప్పిన నిప్పులా కొనసాగుతుంది. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఇందిర బలంగా ఉంది. కడియం శ్రీహరి రాక తీవ్రంగా వ్యతిరేకించారు ఇందిర వర్గం. పార్టీ కార్యక్రమాల్లో ఇందిర వర్గం కడియం ను తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో అధిష్టానం పెద్దలు సయోధ్య కుదుర్చడంతో సమస్య సద్దుమనిగింది. కడియం అధిపత్యానికి ఇందిర ఆమె వర్గం అడ్డుపడుతుండడంతో చేసేది ఏమిలేక నియోజకవర్గం లో పట్టు కోసం ఉనికిని కాపాడుకోవడం కోసం కడియం శ్రీహరి క్షేత్ర స్థాయి లో ఉంటున్నారటఅయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఇందిర నియోజకవర్గంలోని అధికారులను ఆమె ఆధిపత్యంలో కి తెచ్చుకుంది. కడియం శ్రీహరి ఎమ్మెల్యే గా ఉన్న ఆయన పవర్ నడవలేదు. అయితే కడియం పార్టీ మారడానికి ఇది కూడా ఒక కారణం గా ప్రచారంలో లేకపోలేదు. అధికారులను తన కనుసన్నల్లోనే తెచ్చుకోవడం కోసం, నియోజకవర్గం ఉనికి కాపాడుకోవడం కోసం క్షేత్రస్థాయిలో వెతున్నారట.మరో ప్రచారం లేకపోలేదు. కడియం శ్రీహరి బీ అర్ ఎస్ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అనర్హత వేటు కోసం బీ అర్ ఎస్ పార్టీ కోర్టుకు వెళ్లింది. కడియం శ్రీహరి అనర్హత వేటు పై వాదనలు కొనసాగుతున్నాయి. అనర్హత భయంతో కాంగ్రెస్ లో చేరిన బీ అర్ ఎస్ ఎమ్మెల్యే తిరిగి పార్టీలోకి వచ్చే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. కడియం తిరిగి బీ అర్ ఎస్ లోకి వచ్చే పరిస్థితి లేదు. దీంతో పాటు అనర్హత వేటు పడడం సాధ్యమయ్యే పనికాదు. కానీ దురదృష్టవశాత్తు వేటు పడితే తిరిగి ఎన్నికలకు వెళ్ళాలి. దీంతో ముందు జాగ్రత్తగా కడియం నిత్యం నియోజకవర్గంలో ఉంటున్నారనే ప్రచారం లేకపోలేదు.

# తెలంగాణలో హృదయ విదారకం - లారీ ఢీకొని గర్భిణీ మృతి

మెదక్: తెలంగాణలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. ఓ గర్భిణీని లారీ ఢీకొని మృతి చెందగా.. గర్భస్థ శిశువు దాదాపు 10 మీటర్ల దూరంలో ఎగిరిపడిన ఘటన మెదక్ జిల్లాలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామానికి చెందిన పనేటీ రేణ (29) ఏడు నెలల గర్భిణీ. ఆమె ఓ వ్యక్తితో కలిసి బైక్‌పై తూప్రాన్ నుంచి మేడ్చల్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో మనోహరాబాద్ వద్ద జాతీయ రహదారిపై బైక్ యూటర్న్ తీసుకుంటుండగా.. ఓ లారీ వీరిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లారీ ఆమె పైనుంచి వెళ్లడంతో గర్భస్థ శిశువు తల్లి పేగు తెంచుకుని బయటకు వచ్చి 10 మీటర్ల దూరంలో ఎగిరిపడింది. మహిళ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. జాతీయ రహదారిపై మృతి చెందిన గర్భస్థ శిశువును చూసిన స్థానికులు కన్నీళ్లు పెట్టుకున్నారు.

సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. మృతురాలు మల్లుపల్లికి చెందిన మహిళగా గుర్తించారు. గ్రామానికి చెందిన పోచయ్య, రేణ దంపతులకు 9, 5 ఏళ్ల వయసున్న ఇద్దరు కుమారులున్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.అటు, యాదాద్రి జిల్లాలో బీరు బాటిళ్లతో వెళ్తున్న లారీ ఘోర ప్రమాదానికి గురై బీర్లన్నీ రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. ఈ ప్రమాదంలో ఒకరు స్పాట్‌లోనే మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారం స్టేజీ సమీపంలో విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని మరో లారీ ఢీకొని ప్రమాదం జరిగింది. ఇందులో ఒకటి ఉల్లిపాయల లోడు లారీ కాగా.. మరొకటి బీరు బాటిళ్ల లోడు లారీ. రెండు లారీల్లో సరుకు రోడ్డుపై పడిపోగా.. విషయం తెలుసుకున్న స్థానికులు అక్కడికి చేరుకుని వాటిని తీసుకునేందుకు ఎగబడ్డారు. మందుబాబులు బీరు సీసాలు తెచ్చుకునేందుకు ఒకేసారి రహదారిపైకి రాగా.. ట్రాఫిక్ నిలిచిపోయింది.సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అక్కడ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేలా చర్యలు చేపట్టారు. రోడ్డుపై పడ్డ బీరు సీసాలను, ఉల్లిగడ్డలు చెల్లాచెదురుగా పడగా.. వాటిని స్వయంగా శుభ్రం చేసి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు స్పందించిన తీరు పట్ల వాహనదారులు ప్రశంసిస్తున్నారు.

# తపాల పొదుపు పథకాలను సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-మంథని సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సయ్యద్ అజారుద్దీన్**

మంథని తపాల శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ తపాల పొదుపు పథకాలను సేవలను గుంజపడుగు గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాల శాఖ ఇన్స్పెక్టర్ సయ్యద్ అజారుద్దీన్ కోరారు. మంథని పరిధిలోని గుంజపడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (డి సి డి పి) లో వివిధ వయసులో ఉన్న బాలికలు వృద్ధులు ఉద్యోగస్తులు మరియు గ్రామీణ ప్రజలకు తపాలా శాఖలో ఉన్న సుకన్య సమృద్ధి యోజన(ఎస్ ఎస్ ఏ) సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్( ఎస్ సి ఎస్ ఎస్)పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీ పి ఎఫ్)ఇతర పథకాలు తపాల జీవిత బీమా(పి ఎల్ ఐ)గ్రామీణ తపాల జీవిత బీమా(ఆర్ పీ ఎల్ ఐ)ఎలా ఉపయోగపడతాయి అని ఆయన వివరించారు .అలాగే ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా బ్యాంకింగ్ సేవలు ఆధార్ సహిత చెల్లింపులు యాక్సిడెంట్ పాలసీలు గురించి తెలిపారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న అగ్రికల్చర్ ఆఫీసర్ మోహన్ మాట్లాడుతూ దశాబ్దాలుగా నమ్మకమైన సేవలు అందిస్తున్న తపాల శాఖను కొనియాడుతూ తను గత పది సంవత్సరాలుగా సేవింగ్స్ ఖాతాను ఉపయోగిస్తున్నాను అని గుర్తుచేస్తూ చేరువలోని పోస్ట్ ఆఫీస్ లోని పొదుపు పథకాలలో చేరాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో ఏఈఓ శివ కుమార్,మంథని సబ్ పోస్ట్ మాస్టర్ రవికుమార్,గుంజ పడుగు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ భార్గవి, మెయిల్ ఓవర్సీస్ జి రాజు, సత్యం, గుంజపడుగు గ్రామ ప్రజలు, ఖాతాదారులు, స్థానిక తపాల సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి..దొంగతనం కేసులలో నింధితులుగా ఉన్న వారు వారి నెరప్రవృతిని మార్చుకోవాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్**

రాజన్న సిరిసిల్ల: గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లాఎస్పీ అఖిల్ మహాజన్

గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి, దొంగతనం కేసులలో పట్టుబడిన వారికి స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించి తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధాలలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.జిల్లాలో గతంలో గంజాయి, దొంగతనం కేసులలో ఉన్న పాత నెరస్థులపై పోలీస్ నిఘా ఎప్పుడు ఉంటుందని, వారు తమ తమ నెరప్రవృతిని మార్చుకొని సత్ప్రవర్తనతో మేధాలలని లేనియెడల హిస్టరీ షీట్స్, పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని,గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉన్నాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గంజాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు. అనంతరం గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ.ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు. సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి దగ్గర ఉండాలని,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణవే తెలియజేయాలని సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సిఐ శ్రీనివాస్, ఎస్సై రామ్మోహన్, పాల్గొన్నారు.

# బాలానగర్ లో వీధి కుక్కల దాడి

హైదరాబాద్: ఓ వీధి కుక్క స్వైర విహారం చేస్తూ, రోడ్డు పై కనిపించిన ప్రతి ఒక్కరినీ కరుస్తూ వెళ్లిన సంఘటన బాలానగర్ లో చోటు చేసుకుంది. స్థానికులు వివరాల ప్రకారం.. హైదరాబాద్ బాలనగర్ పరిధి వినాయకనగర్‌లో వీధి కుక్క స్వైర విహారం చేసింది. ఏకంగా 16మందిని కరిచింది. గాయపడిన వారిలో మూడేళ్ల చిన్నారి కూడా ఉంది. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. కాలనీ వాసుల ఫిర్యాదుతో డాగ్‌స్క్వాడ్ సిబ్బంది దాదాపు 2గంటల పాటు శ్రమించి కుక్కను పట్టుకున్నారు.మధ్యాహ్న సమయంలో వీధి కుక్క మొదటగా నడుచుకుంటూ వెళ్తున్న ఓ బాలుడి పై దాడి చేసింది. బాలుడిని కుక్క నుండి కాపాడిన స్థానికులు ఆసుపత్రికి తరలించారు. అదే కుక్క సాయి నగర్, వినాయక్ నగర్, రాజు కాలనీలలో తిరుగుతూ మొత్తం 16 మందిపై దాడికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. దాడికి గురైన వారిలో ఏడాదిన్నర వయస్సు నుండి 16 ఏళ్ళ వయస్సు చిన్నారులు, బాలురు ఉన్నారు . వారిని చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రులకు తరలించారు. సంవత్సరం క్రితం ఇదే ప్రాంతంలో ఓ కుక్క 10 మంది పై దాడి చేసిన సంఘటన మరువక ముందే మరో సంఘటన చోటు చేసుకోవటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి విముక్తి కల్పించాలని కోరుతున్నారు.కుక్కల బెడద పై అధికారులకు ఇప్పటికీ ఎన్నో సార్లు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యమని, కౌన్సిల్ మీటింగ్ లో సైతం కుక్కల బెడద పై మేయర్ దృష్టికి తీసుకెళ్లినా ఈ ప్రభుత్వం కానీ అధికారులు కానీ స్పందించటం లేదని స్థానిక కార్పొరేటర్ రవీందర్ రెడ్డి అన్నారు.

# మను భాకర్: పారిస్ ఒలింపిక్స్‌లో మూడో పతకం జస్ట్ మిస్..

పారిస్ ఒలింపిక్స్‌లో భారత షూటర్ మను భాకర్‌కు మూడో పతకం జస్ట్ మిస్సయ్యింది. శనివారం జరిగిన 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో ఆమె 4వ స్థానంలో నిలిచారు.

దక్షిణ కొరియా షూటర్ యాంగ్ జీన్ స్వర్ణ పతకం సాధించారు.

పారిస్ ఒలింపిక్స్‌లో రెండు వేర్వేరు షూటింగ్ ఈవెంట్‌లలో మను భాకర్ ఇప్పటికే రెండు కాంస్య పతకాలను సాధించారు. మూడో పతకం కోసం ఇవాళ పోటీపడ్డారు.

అయితే, ఈ ఈవెంట్‌లో పతకం రాకపోయినా కూడా ఒకే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన భారత ప్లేయర్‌గా, భారత తొలి షూటర్‌గా చరిత్ర సృష్టించారు.

మూడింటిలో రెండు..

పారిస్ ఒలింపిక్స్‌లో ఇప్పటి వరకు భారత్ మూడు కాంస్య పతకాలుసాధించింది. ఆ మూడూ షూటింగ్‌లో వచ్చినవే.

అందులో ఒకటి మను భాకర్ వ్యక్తిగత విభాగంలో సాధించగా, రెండోది మిక్స్‌డ్ విభాగంలో మను భాకర్-సరబ్‌జ్యోత్‌లతో కూడిన భారత జట్టు, ఇక మూడోది షూటర్ స్వప్నిల్ కుసాలె సాధించారు.

మను భాకర్ స్వస్థలం హరియాణాలోని ఝజ్జర్ జిల్లా గోరియా గ్రామం. 2021లో మను భాకర్ బీబీసీ 'ఎమర్జింగ్ ఉమన్ ప్లేయర్- 2020' అవార్డును అందుకున్నారు.

దేశం కోసం మరిన్ని పతకాలు సాధించేందుకు బీబీసీ అవార్డు ప్రేరణ ఇస్తుందని అప్పుడు ఆమె చెప్పారు.

టోక్యోలో మను భాకర్ పాల్గొన్న మూడు ఈవెంట్లలోనూ ఒక్కదానిలో కూడా ఆమె ఫైనల్ చేరుకోలేదు.



గతంలో ఏం జరిగింది?

టోక్యో ఒలింపిక్స్‌లో మను భాకర్ గన్ మొరాయించి ఆమెకు వేదనను మిగిల్చింది. ఎన్నోఅంచనాలతో టోక్యోకు వెళ్లిన ఆమె, కీలక సమయంలో గన్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో తీవ్ర నిరాశతో పతకం లేకుండా తిరిగొచ్చారు. ఆ తర్వాత మను ఎన్నో విమర్శల్ని ఎదుర్కొన్నారు.

కానీ, పారిస్ ఒలింపిక్స్‌లో 22 ఏళ్ల మను భాకర్ పిస్టల్ గర్జించింది. తాజాగా పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించి మను భాకర్ గత ఒలింపిక్స్ మిగిల్చిన చేదు జ్ఞాపకాలను చెరిపేసుకున్నారు.

మహిళల 10మీ. ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో మను భాకర్ ఫైనల్‌కు దూసుకెళ్లి, 20 ఏళ్ల తర్వాత భారత్ నుంచి ఒలింపిక్స్ వ్యక్తిగత ఈవెంట్ ఫైనల్‌కు చేరిన తొలి మహిళా షూటర్‌గా ఘనత సాధించారు. అంతేకాదు, వరుసగా రెండు పతకాలు సాధించి చరిత్ర సృష్టించారు.

# రాకేశ్ శర్మ తర్వాత.. అంతరిక్షంలోకి వెళ్లనున్న భారతీయుడు ఇతడే..!

అంతరిక్షంలోకి వెళ్లిన తొలి భారతీయుడు ఎవరు..? అనగానే ఠక్కున చెప్పే సమాధానం రాకేశ్ శర్మ. మరి అంతరిక్షంలో అడుగు పెట్టిన రెండో వ్యక్తి ఎవరు అంటే మాత్రం సమాధానం ఉండదు.

ఎందుకంటే ఇప్పటి వరకు అంతరిక్షంలోకి మరో భారతీయుడు అడుగు పెట్టలేదు. అయితే ఇప్పుడు ఇస్రో సరికొత్త చరిత్రకు నాంది పలకబోతోంది. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా సారథ్యంలో... నాసా భారతీయ వ్యోమగామిని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లోకి పంపించేందుకు సన్నాహాలు చేస్తోంది.

ఇందులో భాగంగానే అంతరిక్షంలోకి ఎవరిని పంపించనున్నామన్న దానిపై భారత అందరిక్ష పరిశోధనా సంస్థ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. ఈ ఇండో-యూఎస్ మిషన్‌లో భాగంగా అంతరిక్షంలోకి పంపించేందు ఇద్దరు వ్యక్తులను ఎంపిక చేశారు. వీరిలో ఒకటి భారత గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా కాగా, మరో అతను గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్. అయతే తొలి ప్రాధాన్యత శుభాంశు శుక్లాకే ఉంటుంది. ప్రశాంత్ కేవలం బ్యాకప్ అస్ట్రోనాట్ మాత్రమే. ఈ లెక్కన అన్ని అనుకున్నట్లు సవ్యంగా జరిగితే అంతరిక్షంలోకి అడుగుపెట్టిన రెండో భారతీయుడు శుభాంశు శుక్లానే అవుతాడన్నమాట.

వీరిద్దరికీ ఇప్పటికే శిక్షణ ప్రారంభించారు. యాక్సియమ్-4 మిషన్లో భాగంగా శుభాంశు శుక్లా ఐఎస్ఎస్‌లో కొన్ని రోజులు గడపనున్నారు. అందులో తోటి వ్యోమగాములతో కలిసి శాస్త్ర పరిశోధనలు చేయడంతోపాటు, పలు సాంకేతికతలను పరీక్షించనున్నారు. అయితే ఐఎస్ఎస్ అవతల కూడా అంతరిక్షంలో కూడా కొద్ది గంటలు గడిపే



అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఇంతకీ ఎవరీ శుభాంశు..

శుభాంశు శుక్లా విషయానికొస్తే ఈయన 1985, అక్టోబర్ 10వ తేదీన ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జన్మించాడు. నేషనల్ డిఫెన్స్ అకాడమీలో విద్యనభ్యసించిన శుక్లా.. 2006లో ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌లో చేరారు. ఈయనకు ఫైటర్ కంబాట్ లీడర్‌గా 2000 ఫ్లైట్ అవర్స్ అనుభవం ఉంది.

బాలకృష్ణన్ విషయానికొస్తే...

బ్యాకప్ ఆస్ట్రోనాట్‌గా ఎంపికైన బాలకృష్ణన్ నాయర్ విషయానికొస్తే.. ఇతను 1976, ఆగస్టు 26న కేరళలోని తిరువాజియాడ్‌లో జన్మించారు. నేషనల్ డిఫెన్స్ అడకాడమీ విద్యనభ్యసించిన తర్వాత ఎయిర్ ఫోర్స్ అకాడమీలో స్వోర్డ్ ఆఫ్ హానర్ అందుకున్నారు.

# ఈ బ్లాక్ జాబ్ నాకు చాలా ఇష్టం: ట్రంప్ వ్యాఖ్యలకు బైల్స్ కౌంటర్

ఇంటర్‌నెట్‌డెస్క్: అమెరికన్ ఒలింపిక్ జిమ్నాస్టిక్స్ ఛాంపియన్ సిమోన్ బైల్స్ అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. దీనికి సంబంధించిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా ఒలింపిక్స్‌లో బంగారు పతకం గెలుచుకోవడంతో మరోసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించిన బైల్స్ ట్రంప్ వ్యాఖ్యలను ఉద్దేశించి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 'జిమ్నాస్టిక్స్‌లో బంగారు పతకాలు గెలుచుకోవడం నా బ్లాక్ జాబ్..ఈ బ్లాక్ జాబ్ అంటే నాకు చాలా ఇష్టం' అంటూ ఆమె రాసుకొచ్చారు.

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల వలసదారులను ఉద్దేశించి తీవ్ర విమర్శలు చేశారు. వలసదారులు పెద్దమొత్తంలో దేశంలోకి వచ్చి స్థానికుల ఉద్యోగావకాశాలను దోచుకుంటున్నారని, దీనివల్ల అమెరికన్లు నిరుద్యోగ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని ఆరోపించారు. వలసదారులు చేసే ఉద్యోగాలను 'బ్లాక్ జాబ్స్'గా పేర్కొన్నారు. ఈవిషయాన్ని ఆయన తరచూ తన ర్యాలీలలో ఉపయోగిస్తుండడంతో ఈ వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ట్రంప్ తన మాటలతో స్థానికులలో భయాన్ని, వ్యతిరేకతను రేకెత్తిస్తున్నారంటూ



పలువురు విమర్శించారు. ఈనేపథ్యంలో బైల్స్ చేసిన పోస్ట్ ప్రాముఖ్యత సంతరించుకుంటోంది.

తాజాగా సిమోన్ బైల్స్ ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించగా, ఇంతవరకు మొత్తం తొమ్మిది పతకాలను సొంతం చేసుకుంది. ఒలింపిక్స్‌ల్లో (2016, 2024)రెండు ఆల్‌రౌండ్ విభాగాల్లో స్వర్ణాలను గెలుచుకున్న మొదటి అమెరికన్ జిమ్నాస్ట్‌గా ఆమె చరిత్ర సృష్టించింది.

# బ్యాడ్మింటన్‌లో బంగారు పతకాన్ని గెలుచుకున్న ప్రియురాలు.. స్వీట్ ప్రపోజ్ చేసిన ప్రియుడు

చైనీస్ ఒలింపియన్ హువాంగ్ యా కియోంగ్ 2024 పారిస్ ఒలింపిక్ క్రీడలలో బంగారు పతకాన్ని సాధించింది. ఆ సంతోష సమయంలో ప్రియుడి వివాహ ప్రపోజల్ ఆమెను మరింత ఆశ్చర్యానికి గురి చేసింది.

30 ఏళ్ల బ్యాడ్మింటన్ క్రీడాకారిణి మరియు ఆమె డబుల్స్ భాగస్వామి జెంగ్ సివీ గురువారం, ఆగస్టు 2న దక్షిణ కొరియా జట్టు కిమ్ వోన్-హో మరియు జియోంగ్ నా-యున్‌లపై బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణాన్ని గెలుచుకున్నారు.

పతక వేడుక ముగిసిన కొద్దిసేపటికే, హువాంగ్ సహచర ఒలింపిక్ సహచరుడు మరియు పురుషుల డబుల్స్ ఆటగాడు లియు యుచెన్ పూల గుత్తితో ఆమెను ఆశ్చర్యపరిచాడు. లియు మోకాలిపైన కూర్చొని లా చాపెల్లె అరేనాలో ప్రేక్షకుల ముందు ఆమెకు ప్రపోజ్ చేసింది.

అధికారిక ఒలింపిక్స్ వెబ్‌సైట్ ప్రకారం సంతోషంగా ఉన్నందున నేను పొందిన అనుభూతిని వర్ణించలేను" అని చెప్పింది.

'ఎంగేజ్‌మెంట్ రింగ్ చూసి నేను ఆశ్చర్యపోయాను. నేను ఒలింపిక్ ఛాంపియన్‌గా మారడానికి శిక్షణపై దృష్టి సారించాను. నేనెప్పుడూ ఊహించలేదు,' అని ఆమె చెప్పింది.

సోషల్ మీడియాలోని ప్రజలు ఈ మధుర క్షణానికి తమ స్పందనలను పంచుకున్నారు మరియు వారి నిశ్చితార్థానికి శుభాకాంక్షలు తెలిపారు.

"%ాఅఇవళ్ఘనఅశీఅ్ర% బంగారు పతకాన్ని గెలుచుకోవచ్చు, కానీ %బఇష్ట్రవఅ్ఘనఅశీఅ్ర% హృదయాన్ని గెలుచుకున్నాడు??," ఒక వినియోగదారు %ఞ% (గతంలో %ఇష్ఱవతీ% అని పిలుస్తారు) లో పోస్ట్ చేసారు.

"నాకు, ఈ ప్రతిపాదన చాలా ఆశ్చర్యకరమైనది ఎందుకంటే నేను ఆట కోసం సిద్ధమవుతున్నాను," అని హువాంగ్ ఒక వ్యాఖ్యాత ద్వారా అసోసియేటెడ్ ప్రెస్‌తో అన్నారు . "ఈ రోజు నేను ఒలింపిక్



ఛాంపియన్‌ని మరియు నేను (కు) ప్రతిపాదించబడ్డాను, కనుక ఇది నేను ఊహించని విషయం."

హువాంగ్ స్వీట్ ప్రతిపాదన ఇప్పటివరకు జరిగిన మొదటి ఒలింపిక్-సెంట్రిక్ ప్రతిపాదన కాదు. పారిస్ క్రీడలు జూలై 24న ప్రారంభమయ్యే కొద్ది రోజుల ముందు, అర్జెంటీనా ఫీల్డ్ హాకీ ప్లేయర్ మరియా కాంపోయ్ బాయ్‌ఫ్రెండ్ పాబ్లో సిమోనెట్ - అర్జెంటీనా పురుషుల హ్యాండ్‌బాల్ జట్టు కోసం ఆడుతున్నాడు - ఒలింపిక్ విలేజ్‌లో ఆమెకు ప్రపోజ్ చేశాడు.

అర్జెంటీనా యొక్క హ్యాండ్‌బాల్ మరియు ఫీల్డ్ హాకీ జట్లు మొదట్లో సిమోనెట్, 32, ఆశ్చర్యకరమైన కాంపోయ్, 34, ఆమె అవును అని చెప్పే ముందు, సీన్ నదికి సమీపంలో తమ మ్యాచింగ్ యూనిఫారమ్‌లతో కలిసి గ్రూప్ ఫోటోకు పోజులిచ్చాయి.

చైనీస్ ఒలింపియన్ హువాంగ్ యా కియోంగ్ 2024 పారిస్ ఒలింపిక్ క్రీడలలో బంగారు పతకాన్ని సాధించింది. ఆ సంతోష సమయంలో ప్రియుడి వివాహ ప్రపోజల్ ఆమెను మరింత ఆశ్చర్యానికి గురి చేసింది.

# క్యాన్సర్‌తో పోరాడి.. లక్ష్యసేన్‌తో పోటీ పడి..

ఇంటర్నెట్ డెస్క్: ఒలింపిక్స్ లో పతకాలు సాధించాలనేది క్రీడాకారుల చిరకాల స్వప్నం. తమ దేశాన్ని అంతర్జాతీయ వేదికలపై గెలిపించేందుకు కఠోరంగా శ్రమిస్తుంటారు. ఈ క్రమంలోనే ఇటీవల జరిగిన ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్‌లో భారత్ స్టార్ షట్లర్ లక్ష్యసేన్ చరిత్ర సృష్టించాడు. క్వార్టర్ ఫైనల్స్‌లో అతడి చేతిలో ఓడిపోయిన తైవాన్‌కు చెందిన 12 సీడ్ ఆటగాడు చో చెన్ గురించి ఓ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. క్యాన్సర్ బారిన పడిన అతడు.. లక్ష్యసేన్‌కు గట్టి పోటీ ఇచ్చాడు.

ఎంతో ఉత్సాహంగా..

ఒలింపిక్స్‌లో ఉత్సాహంగా పాల్గొని అలుపు లేకుండా పోరాడాడు. కానీ, అద్భుత ప్రదర్శన ఇచ్చిన చెన్ చివరి నిమిషంలో ఓటమి పాలయ్యాడు. తనకు కొలెరెక్టల్ క్యాన్సర్ ఉన్నట్లు గతేడాది పరీక్షలో తేలిందని చెన్ తాజాగా వెల్లడించాడు. క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించడంతో చికిత్సకు సమయం దొరికిందన్నాడు. కానీ, దీని గురించి కుటుంబం, స్నేహితులకు కూడా చెప్పలేదు. వైద్యుల అనుమతితో ఒలింపిక్స్‌లో పాల్గొన్నాడు. తాజాగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

అలా కోలుకున్నా..

తన ప్రతిభను గుర్తించి ఒలింపిక్స్‌లో పాల్గొనేందుకు అవకాశం ఇచ్చినందుకు చెన్ కృతజ్ఞతలు తెలిపాడు. "గతేడాది నాకు క్యాన్సర్ నిర్ధరణ అయ్యింది. అది ఎంతో ప్రమాదకరమని.. కోలుకునేందుకు ఒక ఏడాది పడుతుందని వైద్యులు తెలిపారు. దాని గురించి ఎంతో ఆలోచించా. నిత్యం పరీక్షలు చేయించుకున్నా. క్యాన్సర్‌ను తొలి దశలోనే



గుర్తించగలగడం వల్ల నాకెంతో మేలు జరిగింది. ఆ తర్వాత నాకు శస్త్రచికిత్స జరిగింది. ఒకవేళ దాన్ని ముందే గుర్తించలేకపోతే నేను ఈ రోజు ఇలా మీ అందరి ముందు ఉండేవాడిని కాదేమో. అసౌకర్యంగా అనిపించిన ప్రతిసారీ నాకు నేను ఎంతో ధైర్యం చెప్పుకున్నా. కోపంతో కాక ప్రశాంతంగా ఆలోచించా" అని తెలిపాడు. సర్జరీ అనంతరం చెన్ వేగంగా కోలుకున్నాడు. మళ్లీ బాడ్మింటన్ కోర్టులో అడుగుపెట్టాడు. తిరిగి ఫిట్‌నెస్ సాధించాడు. తన కృషితో గతేడాది మార్చిలో జరిగిన స్విస్ ఓపెన్‌లో సెమీ- ఫైనల్స్‌కు చేరుకున్నాడు. ఆ తర్వాత నవంబరులో జర్మనీలో జరిగిన హైలో ఓపెన్‌ను గెలుచుకున్నాడు. కాగా.. ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో భారత్ షట్లర్ లక్ష్యసేన్‌తో తలపడిన చో చెన్ 19-21, 21-15, 21-12 తేడాతో ఓటమి పాలయ్యాడు.

# ఒలింపిక్స్ సంచలనం మెడనిండా మెడల్స్ తో ఎవరీ గోల్డ్ ఫిష్?

అది బంగారమా, వెండా, కాంస్యమా అనే సంగతి కాసేపు పక్కనపెడితే... అసలు ఒలింపిక్స్ లో పతకం సాధించడం అంటేనే చాలా అద్భుతం అని చెప్పాలి. వందల, వేల మంది నాలుగేళ్లపాటు కష్టపడి ట్రైనింగ్ అయ్యి ఒలింపిక్స్ కి వెళ్లి ఒట్టి చేతులతో తిరిగివస్తుంటారు!

అయితే... ఇప్పుడు చెప్పుకోబోయే వ్యక్తి మాత్రం ఒలింపిక్స్ కి వెళ్తే మెడలో మెడల్ తోనే తిరిగివస్తాడన్నా అతిశయోక్తి కాదు!

ఒలింపిక్స్ లో పాల్గొనే సుమారు 90దేశాలు అతడి కంటే తక్కువ పతకాలు సాధించాయంటే.. అతడు ఏ స్థాయి ఆటగాడనేది తెలుస్తోంది! 15ఏళ్ల వయసులోనే అతడి స్విమ్మింగ్ ప్రస్థానం మొదలైంది. ఈ క్రమంలో అతడు ఏకంగా 28 పథకాలు సాధించగా.. అందులో 23 స్వర్ణాలు కావడం గమనార్హం. అందుకే ఇతడిని "బంగారు చేప" అని కొందరంటే.. "మహాద్భుత స్విమ్మర్" అని ఇంకొంతమంది చెబుతారు!

అవును... 15 ఏళ్ల వయసులోనే ఒలింపిక్స్ స్విమ్మింగ్ లో ప్రస్థానం మొదలుపెట్టిన ఈ అమెరికా స్విమ్మర్ మైకెల్ ఫెల్ప్స్... 2000 సిడ్నీ ఒలింపిక్స్ లో యూఎస్ స్విమ్మింగ్ జట్టులో సభ్యుడిగా చేరాడు. అతడు ఆ ఈవెంట్ లో పతకం నెగ్గకపోయినా... 2004లో ఏథెన్స్ లో జరిగిన ఒలింపిక్స్ లో మాత్రం విశ్వరూపం చూపించాడు. ఏకంగా ఆరు స్వర్ణాలతో అగ్రస్థానంలో నిలిచాడు. దీంతో ప్రపంచం మొత్తం ఒక్కసారిగా ఫెల్ప్స్ వైపు చూసింది!

వాస్తవానికి 2012 ఒలింపిక్స్ తర్వాత రిటైర్మెంట్ ప్రకటించారు మైకెల్ ఫెల్ప్స్. తర్వాత ఏమనుకున్నారో ఏమో కానీ.. రీ ఎంట్రీ ఇవ్వాలని ఫిక్స్ అయ్యారు. 2016 రియో ఒలింపిక్స్ లోనూ సత్త చాటాడు. ఒలింపిక్స్ అనే కాదు.. ప్రపంచ స్విమ్మింగ్ సమాఖ్య అధికారికంగా గుర్తించిన రికార్డుల్లో ఫెల్ప్స్ ఖాతాలో ఓ దశలో 39 ప్రపంచ రికార్డులు ఉండటం గమనార్హం.

టోర్నీ ఏదైనా... రికార్డు సృష్టించడం.. తాను సృష్టించిన ఆ రికార్డును కొదీ రోజుల తర్వాత తానే స్వయంగా వాటిని బద్దలు కొట్టడం ఫెల్ప్స్ లైఫ్ లో ఓ అంతర్భాగం అయిపోయిన పరిస్థితి. సుమారు ఎనిమిదేళ్లపాటు వరల్డ్ స్విమ్మర్ ఆఫ్ ద ఇయర్ గా అతడు తన ఆధిక్యాన్ని ప్రదర్శించారంటే.. ఫెల్ప్స్ ఫెర్మార్మెన్స్ ను అర్థం చేసుకోవచ్చు! ఇలా ఒలింపిక్స్ లో 23 స్వర్ణాలు సహా మొత్తం 28 పథకాలతో



పాటు ప్రతిష్టాత్మక వరల్డ్ చాంపియన్ షిప్ లో అంతకంటే మెరుగైన ప్రదర్శనతో 26 స్వర్ణాలు సహా మొత్తం 33 పథకాలు సాధించాడు ఫెల్ప్స్. ఇదే సమయంలో... పాన్ పసిఫిక్ చాంపియన్ షిప్ లోనూ 16 స్వర్ణాలు సహా మొత్తం 21 పతకాలు సాధించాడు.

ఈ క్రమంలోనే అతని ఆటోబయోగ్రఫీ "బినీత్ ద సర్ఫేస్" విడుదలైంది. ఈ పుస్తకం కూడా అతని ఆటలాగే దూసుకుపోయింది. అమెరికాలో అత్యంత ప్రజాదరణ పొందిన పుస్తకాల్లో ఒకటిగా నిలిచింది.

ఇక ఇతడి ఒక్కడి మెడల్స్ కంటే తక్కువ మెడల్స్ సాధించిన దేశాలు సుమారు 90 ఉండగా..

అందులో కాస్త దగ్గరలో నైజీరియా (27), సెర్బియా (25) పతకాలు కలిగి ఉండగా... టినిడాడ్ అండ్ టొబాగో (19), ఇజ్రాయేల్ (15), పాకిస్థాన్ (10) పతకాలతో తర్వాత స్థానాల్లో ఉన్నాయి! ఇక, 10 గోల్డ్ మెడల్స్ తో కలిపి భారత్ 38 ఒలింపిక్ పతకాలను సాధించిన సంగతి తెలిసిందే.

# ఛాంపియన్స్ ట్రోఫీ.. భారత్ మ్యాచుల వేదిక మార్పు తథ్యమేనా?

ఇంటర్నెట్ డెస్క్: వచ్చే ఏడాది మార్చిలో పాకిస్థాన్ వేదికగా ఛాంపియన్స్ ట్రోఫీ జరగనుంది. భారత్ మాత్రం అక్కడికి వెళ్లేది లేదని ఇప్పటికే బీసీసీఐ కార్యదర్శి జైషా స్పష్టం చేశారు. దీంతో హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు ఐసీసీ సన్నాహాలు చేస్తోందని వార్తలు వచ్చాయి. భారత్ ఆడే మ్యాచ్‌లను పాక్‌లో కాకుండా తటస్థ వేదికల్లో నిర్వహించడం అన్నమాట. వాటికి బలం చేకూర్చేలా తాజాగా పలు క్రీడా ఛానెళ్లలో కథనాలు వెలువడుతున్నాయి. పాక్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించేందుకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులను ఐసీసీ పూర్తి చేసినట్లు తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణ కోసం దాదాపు 70 మిలియన్ డాలర్ల బడ్జెట్‌కు ఐసీసీ ఆమోదం తెలిపిందని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. దాంతోపాటు మరో 4.5 మిలియన్ డాలర్లను అదనంగా కేటాయించినట్లు తెలుస్తోంది. ఒకవేళ భారత్ ఆడే మ్యాచ్‌లకు సంబంధించిన వేదికను మారిస్తే.. అందుకోసం ఈ నిధులను కేటాయించినట్లు సమాచారం. ఛాంపియన్స్ ట్రోఫీ లీగ్ స్టేజ్‌లో భారత్-పాక్ ఒకే గ్రూప్‌లో ఉంటాయని.. మార్చి 1న ఇరు జట్ల మధ్య మ్యాచ్ జరిగే అవకాశం ఉన్నట్లు కథనాలు వచ్చాయి. ఇప్పటికే డ్రాఫ్ట్ షెడ్యూల్‌ను ఐసీసీకి పాక్ క్రికెట్ బోర్డు సమర్పించింది. దీనిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.దీనిప్రకారం భారత్ ఆడేందుకు లాహోర్




ను స్టేడియాన్ని కేటాయించినట్లు తెలిసింది. ఆసియా కప్ టోర్నీలపైనా స్పష్టత..వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీనే కాకుండా.. ఆసియా కప్ కూడా జరగనుంది. అందుకు భారత్ వేదికగా నిలవనుంది. టీ20 ఫార్మాట్‌లో నిర్వహిస్తారని సమాచారం. మరుసటి ఏడాది (2026)లో పొట్టి కప్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక 2027లో వన్డే ప్రపంచ కప్ జరగనున్న సంగతి తెలిసిందే. అదే ఏడాది ప్రారంభంలోనే బంగ్లాదేశ్ వేదికగా ఆసియా కప్ కూడా నిర్వహించనుంది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**